

# సత్యనారాయణ స్వామి వ్రతము

## వ్రత విశిష్టత, విధానము

ఈ వ్రతము ప్రజల కష్టములను విచారములను పోగొట్టును. ధనధాన్యములు వృద్ధి నొందించును. సంతానమును, స్త్రీలకు సౌభాగ్యమును ఇచ్చును. సమస్త కార్యములందును విజయమును సమకూర్చును.

మాఘమాసమున గాని, వైశాఖమాసమున గాని, కార్తీకమాసమున గాని మరియు ఏ శుభదినమునందైనా గాని యీ వ్రతము చేయవలెను. యుద్ధ ప్రారంభము లందును, కష్టములు కలిగినప్పుడును, దారిద్ర్యము గలిగినప్పుడును అవి తొలగిపోవుటకు కూడ ఈ వ్రతమాచరించవచ్చును. నారదా ! భక్తుని శక్తిబట్టి ప్రతి మాసమందుగాని ప్రతి సంవత్సరమున గాని యీ వ్రతము నాచరించవలెను. ఏకాదశినాడు గాని, పూర్ణిమనాడుగాని, సూర్యసంక్రమణ దినమున గాని యీ సత్యనారాయణ వ్రతము చేయవలెను.

## వ్రతమురోజు విధిగా చేయవలిసిన పనులు

Mulugu.com

ప్రొద్దుట లేచి దంతధావనాది కాలకృత్యాలు, స్నానాది నిత్యకర్మములు ఆచరించి, భక్తుడు ఇట్లు వ్రతసంకల్పము చేసి దేవుని ప్రార్థింపవలెను. ఓ స్వామీ ! నీకు ప్రీతి కలుగుటకై సత్యనారాయణ వ్రతము చేయబోవుచున్నాను. నన్నను(గ్రహింపుము. ఇట్లు సంకల్పించి, మద్యాహ్న సంద్యావందనాదులొనర్చి సాయంకాలము మరల స్నానము చేసి ప్రదోషకాలము దాటిన తరువాత స్వామికి పూజ చేయవలెను. పూజాగృహములో ప్రవేశించి స్థలశుద్ధికై ఆ చోట గోమయముతో అలికి పంచవర్ణముల ముగ్గులు పెట్టవలెను. ఆ ముగ్గులపై అంచులున్న క్రొత్తబట్టలను పరచి, బియ్యము పోసి మధ్య, వెండిది కాని, రాగిదికాని, ఇత్తడి కాని, కలశమునుంచవలెను. బొత్తిగా పేదవారైనచో మట్టి పాత్రనైనా ఉంచవచ్చును. కాని శక్తి యుండి కూడ లోపము చేయరాదు. కలశముపై మరల అంచులున్న క్రొత్త వస్త్రము నుంచి, ఆపై స్వామిని నిలిపి పూజించవలెను. ఎనుబది గురిగింజల యెత్తు బంగారముతోగాని, అందులో సగముతో గాని, ఇరువది గురుగింజల ఎత్తు బంగారముతోగాని సత్యనారాయణ స్వామి ప్రతిమను జేయించి, పంచామృతములతో శుద్ధిచేసి మండపములో నుంచవలెను.

## పూజాక్రమము:

గణపతి, బ్రహ్మ, విష్ణువు, శివుడు, పార్వతి అను పంచలోకపాలకులను, ఆదిత్యాది నవగ్రహములను, ఇంద్రాద్యష్టదిక్పాలకులను ఇక్కడ పరివార దేవతులుగా చెప్పబడిరి. కావున వారిని ముందుగా ఆవాహనము చేసి పూజించవలెను. మొదట, కలశలో వరుణదేవు నావాహనము చేసి విడిగా పూజించవలెను. గణేశాదులను కలశకు ఉత్తరమున ఉత్తర దిక్పమాప్తిగా ఆవాహన

చేసి, సూర్యాది గ్రహములను, దిక్పాలకులను ఆయా స్థానములలో ఆవాహన చేసి పూజించవలెను. ఆ పిమ్మట సత్యదేవుని కలశమందు ప్రతిష్ఠించి పూజచేయవలెను.

### నాలుగు వర్ణముల వారికి పూజావిధానము

బ్రాహ్మణ – క్షత్రియ, వైశ్య, శూద్రులనెడి నాలుగు వర్ణాలవారును, స్త్రీలును గూడ ఈ వ్రతము చేయవచ్చును. బ్రాహ్మణాది ద్విజులు కల్పోక్త ప్రకారముగా వైదిక – పురాణ మంత్రములతోను, శూద్రులైనచో కేవలము పురాణ మంత్రముల తోను స్వామిని పూజించవలెను. మనుజుడు, భక్తిశ్రద్ధలు గలవాడై ఏ రోజునైనను, పగలు ఉపవాసముండి సాయంకాలమున సత్యనారాయణ స్వామిని పూజింపవలెను.

### శ్రీ పసుపు గణపతి పూజ

Mulugu.com

శ్లో // శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం
ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోపశాంతయే
దీపత్వం బ్రహ్మరూపో సి జ్యోతిషాం ప్రభురవ్యయః
సౌభాగ్యం దేహి పుత్రాంశ్చ సర్వాన్ కామాంశ్చదేహిమే

(దీపము వెలిగించి దీపపు కుందెకు గంధము,కుంకుమబొట్లు పెట్టవలెను.)

శ్లో // అగమార్థం తు దేవానాం గమనార్థం తు రక్షసాం
కురుఘంటారవం తత్ర దేవతాహ్వాన లాంఛనమ్

(గంటను మ్రోగించవలెను)

### ఆచమనం

ఓం కేశవాయ స్వాహా,ఓం నారాయణాయ స్వాహా,ఓం మాధవాయ స్వాహా,

(అని మూడుసార్లు ఆచమనం చేయాలి)

ఓం గోవిందాయ నమః, విష్ణవే నమః,
మధుసూదనాయ నమః, త్రివిక్రమాయ నమః,
వామనాయ నమః, శ్రీధరాయ నమః,

హృషీకేశాయ నమః, పద్మనాభాయ నమః,
దామోదరాయ నమః, సంకర్షణాయ నమః,
వాసుదేవాయ నమః, ప్రద్యుమ్నాయ నమః,
అనిరుద్ధాయ నమః, పురుషోత్తమాయ నమః,
అధోక్షజాయ నమః, నారసింహాయ నమః,
అచ్యుతాయ నమః, జనార్ధనాయ నమః,
ఉపేంద్రాయ నమః, హరయే నమః,
శ్రీ కృష్ణాయ నమః

యశ్శివో నామరూపాభ్యాం యాదేవీ సర్వమంగళా
తయోః సంస్మరణాత్ పుంసాం సర్వతో జయమంగళమ్ //
లాభస్తేషాం జయస్తేషాం కుతస్తేషాం పరాభవహః
యేషా మిందీవర శ్యామో హృదయస్థో జనార్ధనః
ఆపదా మపహర్తారం దాతారం సర్వసంపదాం
లోకాభిరామం శ్రీరామం భూయో భూయో నమామ్యహమ్ //
సర్వమంగళ మాంగళ్యే శివే సర్వార్థసాధికే
శరణ్యే త్ర్యంబికే దేవి నారాయణి నమోస్తుతే //

శ్రీ లక్ష్మీ నారాయణాభ్యాం నమః ఉమామహేశ్వరాభ్యాం నమః
వాణీ హిరణ్యగర్భాభ్యాం నమః శచీపురందరాభ్యం నమః
అరుంధతీ వశిష్ఠాభ్యాం నమః శ్రీ సీతారామాభ్యాం నమః
నమస్సర్వేభ్యో మహాజనేభ్య నమః అయం ముహూర్తస్సుముహోర్తస్తు

ఉత్తిష్ఠంతు భూతపిశాచా ఏతే భూమి భారకాః
ఏతేషా మవిరోధేనా బ్రహ్మకర్మ సమారభే //

(ప్రాణాయామం చేసి అక్షతలు వెనుకకు వేసుకొనవలెను.)

## ప్రాణాయామము

Mulugu.com

(కుడిచేతితో ముక్కు పట్టుకొని యీ మంత్రమును ముమ్మారు చెప్పవలెను)

ఓం భూః ఓం భువః ఓం సువః ఓం మహః ఓం జనః ఓం తపః ఓం సత్యం ఓం తత్సవితుర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్
ఓం అపోజ్యోతి రసోమృతం బ్రహ్మ భూర్భువస్సువరోమ్

**సంకల్పం**

ఓం మమోపాత్త దురితక్షయ ద్వారా శ్రీ పరమేశ్వర ప్రీత్యర్ధం శుభే, శోభ్నే, ముహూర్తే, శ్రీ మహావిష్ణో రాజ్ఞాయా ప్రవర్తమానస్య అద్యబ్రహ్మణః ద్వితీయ పరార్ధే, శ్వేత వరాహకల్పే వైవస్వత మన్వంతరే కలియుగే ప్రథమపాదే జంబూద్వీపే భరతవర్షే, భరతఖండే మేరోర్ధక్షిణదిగ్భాగే, శ్రీశైలశ్య *ఈశాన్య* **(మీరు ఉన్న దిక్కును చెప్పండి)** ప్రదేశే *కృష్ణ/గంగా/గోదావర్యోర్మధ్యదేశే* **(మీరు ఉన్న ఊరికి ఉత్తర దక్షిణములలో ఉన్న నదుల పేర్లు చెప్పండి)** అస్మిన్ వర్తమాన వ్యావహారిక చంద్రమాన **(ప్రస్తుత సంవత్సరం)** సంవత్సరే **(ఉత్తర/దక్షిణ)** ఆయనే **(ప్రస్తుత ఋతువు)** ఋతౌ **(ప్రస్తుత మాసము)** మాసే **(ప్రస్తుత పక్షము)** పక్షే **(ఈరోజు తిథి)** తిథౌ **(ఈరోజు వారము)** వాసరే **(ఈ రోజు నక్షత్రము)** శుభ నక్షత్రే **(ప్రస్తుత యోగము)** శుభయోగే, శుభకరణే. ఏవం గుణ విశేషణ విషిష్ఠాయాం, శుభతిథౌ,శ్రీమాన్ **(మీ గోత్రము)** గోత్రస్య **(మీ పూర్తి పేరు)** నామధేయస్య, ధర్మపత్నీ సమేతస్య అస్మాకం సహకుటుంబానాం క్షేమ, స్థైర్య, ధైర్య, విజయ, అభయ,ఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్యర్థం, ధర్మార్ధ, కామమోక్ష చతుర్విధ ఫల,పురుషార్ధ సిద్ద్యర్థం, ధన,కనక,వస్తు వాహనాది సమృద్ధ్యర్థం, పుత్రపౌత్రాభివృద్ద్యర్థం, సర్వాపదా నివారణార్ధం, సకల కార్యవిఘ్ననివారణార్ధం,సత్సంతాన సిధ్యర్ధం, పుత్రపుత్రికానాం సర్వతో ముఖాభివృద్యర్దం, ఇష్టకామ్యార్ధ సిద్ధ్యర్ధం, మహాలక్ష్మీ సమేత శ్రీ సత్యనారాయణ దేవతా ప్రీత్యర్థం యావద్భక్తి ధ్యాన,వాహనాది షోడశోపచార పూజాం కరిష్యే

(అక్షతలు నీళ్ళతో పళ్ళెములో వదలవలెను.)

తదంగత్వేన కలశారాధనం కరిష్యే

## కలశారాధనం

శ్లో // కలశస్యముఖే విష్ణుః కంఠేరుద్ర స్సమాశ్రితః
మూలే తత్రోస్థితోబ్రహ్మ మధ్యేమాతృగణా స్మృతాః
కుక్షౌ తు సాగరా స్సర్వే సప్తద్వీపా వసుంధరా
ఋగ్వేదోథ యజుర్వేద స్సామవేదోహ్యథర్వణః
అంగైశ్చ సహితాస్సర్వే కలశాంబు సమాశ్రితాః

(కలశపాత్రకు గంధము,కుంకుమబొట్లు పెట్టి పుష్పాక్షతలతో అలంకరింపవలెను.కలశపాత్రపై కుడి అరచేయినుంచి ఈ క్రింది మంత్రము చదువవలెను.)

శ్లో // గంగేచ యమునే చైవ గోదావరి సరస్వతి
నర్మదే సింధు కావేరి జలేస్మిన్ సన్నిధిం కురు
ఆయాంతు దేవపూజార్థం – మమ దురితక్షయకారకాః
కలశోదకేన పూజా ద్రవ్యాణి దైవమాత్మానంచ సంప్రోక్ష్య

Mulugu.com

(కలశములోని జలమును పుష్పముతో దేవునిపైనా పూజాద్రవ్యములపైన,తమపైన జల్లుకొనవలెను.తదుపరి పసుపు వినాయకునిపై జలము జల్లుతూ ఈ క్రింది మంత్రము చదువవలెను.)

మం // ఓం గణానాంత్వ గణపతి హవామహే కవింకవీనాముపమశ్రస్తవం
జ్యేష్ఠరాజం బ్రహ్మణాం బ్రహ్మణస్పత అనశ్శృణ్వన్నూతిభి స్సీదసాదనమ్

శ్రీ మహాగణాధిపతయే నమః ధ్యాయామి,ఆవాహయామి,నవరత్న ఖచిత సింహాసనం సమర్పయామి

(అక్షతలు వేయవలెను)

శ్రీ మహాగణాధిపతయే నమః పాదయోః పాద్యం సమర్పయామి

(నీళ్ళు చల్లవలెను)

శ్రీ మహాగణాధిపతయే నమః హస్తయోః అర్ఘ్యం సమర్పయామి

(నీళ్ళు చల్లవలెను)

ముఖే శుద్ధాచమనీయం సమర్పయామి శుద్ధోదకస్నానం సమర్పయామి

(నీళ్ళు చల్లవలెను)

శ్రీ మహాగణాధిపతయే నమః వస్త్రయుగ్మం సమర్పయామి

(అక్షతలు చల్లవలెను)

శ్రీ మహాగణాధిపతయే నమః దివ్య శ్రీ చందనం సమర్పయామి

(గంధం చల్లవలెను)

Mulugu.com

శ్రీ మహాగణాధిపతయే నమః అక్షతాన్ సమర్పయామి

(అక్షతలు చల్లవలెను)

ఓం సుముఖాయ నమః,ఏకదంతాయ నమః,కపిలాయ నమః,గజకర్ణికాయ నమః,లంబోదరాయ నమః,వికటాయ నమః,విఘ్నరాజాయ నమః,గణాధిపాయ నమః,ధూమకేతవే నమః,గణాధ్యక్షాయ నమః, ఫాలచంద్రాయ నమః, గజాననాయ నమః, వక్రతుండాయ నమః,శూర్పకర్ణాయ నమః, హేరంబాయ నమః, స్కందపూర్వజాయ నమః, ఓం సర్వసిద్ది ప్రదాయకాయ నమః,మహాగణాదిపతియే నమః నానావిధ పరిమళ పత్ర పుష్పపూజాం సమర్పయామి. మహాగణాధిపత్యేనమః ధూపమాఘ్రాపయామి

(అగరవత్తుల ధుపం చూపించవలెను.)

ఓం భూర్భువస్సువః ఓం తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్ సత్యంత్వర్తేన పరిషించామి అమృతమస్తు అమృతోపస్తరణమసి శ్రీ మహాగణాధిపతయే నమః గుడోపహారం నివేదయామి.

(బెల్లం ముక్కను నివేదన చేయాలి)

ఓం ప్రాణాయస్వాహా, ఓం అపానాయస్వాహా, ఓం వ్యానాయ స్వాహా
ఓం ఉదానాయ స్వాహా, ఓం సమానాయ స్వాహా ,మధ్యే మధ్యే పానీయం సమర్పయామి.

(నీరు వదలాలి.)

తాంబూలం సమర్పయామి, నీరాజనం దర్శయామి.

(తాంబూలము నిచ్చి కర్పూరమును వెలిగించి చూపవలెను)

ఓం గణానాంత్వ గణపతిగ్ హవామహే కవింకవీనాముపమశ్రవస్తవం
జ్యేష్ఠరాజం బ్రహ్మణాం బ్రహ్మణస్పత అనశ్శృణ్వన్నూతిభి స్సీదసాదనమ్
శ్రీ మహాగణాదిపతయే నమః సువర్ణ మంత్రపుష్పం సమర్పయామి
ప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి
అనయా మయా కృత యధాశక్తి పూజాయచ శ్రీ మహాగణాధిపతిః సుప్రీతః సుప్రసన్నో వరదో భవతు

(అనుకొని నమస్కరించుకొని, దేవుని వద్ద గల అక్షతలు ,పుష్పములు శిరస్సున ధరించవలసినది.)

తదుపరి పసుపు గణపతిని కొద్దిగా కదిలించవలెను.

శ్రీ మహాగణాధిపతయే నమః యధాస్థానం ముద్వాసయామి.

(శ్రీ మహాగణపతి పూజ సమాప్తం.)

**పంచలోకపాలక పూజ**

ఆచమ్య, పూర్వోక్తైవంగుణ విశేషణ విషిష్ఠాయాం శుభతిథౌ, శ్రీ సత్యనారాయణ వ్రతాంగత్వేన గణపత్యాదిపంచలోక పాలకపూజాం,ఆదిత్యాది నవగ్రహపూజాం, ఇంద్రాద్యష్టదిక్పాలకపూజాం చ కరిష్యే.

1. ఓం గణానాం త్వా గణపతిగం హవామహే కవిం కవీనా ముపమశ్రవస్తమం,జ్యేష్ఠరాజం బ్రహ్మణాం బ్రహ్మణ స్పత ఆ న శ్శృణ్వ న్నూతిభిస్సీదసాదనమ్. సాంగం సాయుధం సవాహనం సశక్తిం పత్నీపుత్రపరివారసమేతం గణపతిం లోక పాలక మావాహయామి,

Mulugu.com

స్థాపయామి,పుజయామి.

2. ఓం బ్రహ్మదేవానాం,పదవీః కవీనా మృషి ర్విప్రాణాం మహిషో మృగాణాం, శ్వేనో గృధ్రాణాగం స్వధితిర్వనానాగం సోమః పవిత్ర మత్యేతి రేభన్, సాంగం సాయుధం సవాహనం సశక్తిం పత్నీపుత్రపరివారసమేతం బ్రహ్మాణం లోక పాలక మావాహయామి, స్థాపయామి,పుజయామి.

3. ఓం ఇదం విష్ణుర్విచక్రమే త్రేథా నిదధే పదం, సమూఢ మస్యపాగం సురే. సాంగం సాయుధం సవాహనం సశక్తిం పత్నీపుత్రపరివారసమేతం విష్ణుం లోక పాలక మావాహయామి, స్థాపయామి, పుజయామి.

4. ఓం కద్రుద్రాయ ప్రచేతసే మీడుష్టమాయ తవ్యసే, వోచేమ శంతమగం హృదే, సాంగం సాయుధం సవాహనం సశక్తిం పత్నీపుత్రపరివారసమేతం రుద్రం లోక పాలక మావాహయామి, స్థాపయామి, పుజయామి.

Mulugu.com

5. ఓం గౌరీ మిమాయ సలిలాని తక్ష త్యేకపదీ ద్విపదీ సాచతుష్పదీ, అష్టాపదీ నవపదీ బభూవుషీ సహస్రాక్షరా పరమేవ్యోమన్. సాంగం సాయుధం సవాహనం సశక్తిం పత్నీపుత్రపరివారసమేతం గౌరీం లోక పాలిక మావాహయామి, స్థాపయామి,పుజయామి.

గణేశాది పంచలోకపాలక దేవతాభ్యోనమః, ద్యాయామి, ఆవాహయామి, రత్న సింహాసనం సమర్పయామి, పాద్యం సమర్పయామి, అర్ఘ్యం సమర్పయామి, ఆచమనీయం సమర్పయామి, స్నానం సమర్పయామి, యజ్ఞోపవీతం సమర్పయామి, గంధం సమర్పయామి, అక్షతాన్ సమర్పయామి, పుష్పాణి సమర్పయామి, ధూప మఘ్రాపయామి,దీపం దర్శయామి, నైవేద్యం సమర్పయామి, తాంబూలం సమర్పయామి, మంత్రపుష్పం సమర్పయామి.

గణేశాది పంచలోకపాలక దేవతాప్రసాద సిద్ధిరస్తు.

## నవగ్రహ పూజ

## సూర్య

అసత్యేనేత్యస్య మంత్రస్య హిరణ్యస్తూప ఋషిః సవితా దేవతా, త్రిష్టు ప్ఛంద, యజమానస్య ధిదేవతాప్రత్యధి దేవతా సహిత సూర్యగ్రహ ప్రసాద సిద్ధ్యర్థే సూర్యగ్రహా రాధనే వినియోగః

శ్లో//వేదీ మధ్యే లలితకమలే కర్ణికాయాం రథస్థ
స్సప్తాశ్వోర్కోరుణరుచివపుస్సప్తరజ్జు ర్ద్విబాహుః
గోత్రే రమ్యే బహువిధగుణే కాశ్యపాఖ్యే ప్రసూతః
కాళింగాఖ్యే విషయజనితః ప్రాఙ్ముఖః పద్మహస్తః

శ్లో//పద్మాసనః పదమకరో ద్విబాహుః
పద్మద్యుతి స్సప్తతురంగవాహః
దివాకరో లోకవపుః కిరీటిః
మయి ప్రసాదం విధదాతు దేవః

Mulugu.com

మం. అసత్యేన రజసా వర్తమానో, నివేశయన్న మృతం మర్త్యం చ,

హిరణ్యేన సవితా రథేనా దేవో యాతి భువనాని పశ్యన్ . ఓం భూర్భువస్సువః సూర్యగ్ర హేహాగచ్ఛ, సూర్యగ్రహం, రక్తవర్ణం, రక్త గంధం, రక్తపుష్పం, రక్తమాల్యాంబరధరం, రక్తచ్ఛత్ర ధ్వజపతకాది శోభితం, దివ్యరథసమారూఢాం, మేరుం ప్రదక్షిణీకుర్వాణం, ప్రాఙ్ముఖం, పద్మాసనస్థం,ద్విభుజం, సుప్తాశ్వం, సప్తరజ్జుం, కళింగ దేశాధిపతిం, కాశ్యపగోత్రం, ప్రభవసంవత్సరే మాఘమాసే శుక్లపక్షే, సప్తమ్యాం, భానువాసరే అశ్వినీనక్షత్ర జాతం, సింహరాశ్యధిపతిం, కిరీటినం, సుఖాసీనం, పత్నీపుత్రపరివారసమేతం గ్రహమండలే ప్రవిష్టమస్మి న్నదికరణే వర్తులాకారమండలే స్థాపయామి పూజయామి.

మం. ఓం అగ్నిం దూతం వృణీమహే, హోతారం విశ్వవేదసం, అస్యయజ్ఞస్య సుక్రతుమ్. సూర్యగ్రహాధిదేవతాం అగ్నిం సాంగాం సాయుధం సవాహనం సశక్తిం పత్నీపుత్రపరివారసమేతం సూర్యగ్రహస్య దక్షిణతః అగ్ని మావాహయామి, స్థాపయామి, పూజయామి.

ఓం కద్రుదాయ ప్రచేతసే మీఢుష్టమాయ తవ్యసే, వోచేమ శంతమగం హృదే. సూర్యగ్రహ ప్రత్యధిదేవతాం రుద్రం సాంగాం సాయుధం సవాహనం సశక్తిం పత్నీపుత్రపరివారసమేతం

సూర్యగ్రహస్య ఉత్తరతః రుద్ర మావాహయామి, స్థాపయామి, పూజయామి.

## చంద్ర

ఆప్యాయ స్వేతస్య మంత్రస్య గౌతమఋషిః చంద్రో దేవతా గాయత్రీ ఛంద, యజమానస్యాధిదేవతాప్రత్యధిదేవతాసహిత చంద్రగ్రహప్రసాదసిద్ధ్యర్థ్యే చందరగ్రహారాధనే వినియోగః .

శ్లో//ఆగ్నేయభాగే సరథోదశాశ్వశ్చాత్రేయజో యామునదేశజశ్చ,
ప్రత్యఙ్ముఖస్థ శ్చతురశ్రపీఠే గదాధరాంగో హిమవత్స్యభావః
శ్వేతాంబర శ్శ్వేత్వపుః కిరీటి, శ్వేతద్యుతి ర్దండధరో ద్విబాహుః
చంద్రో మృతాత్మా వరదః కిరిటీ , శ్రేయాంసి మహ్యం విదధాతు దేవః

Mulugu.com

ఓం అప్యాయస్వ సమేతు తే విశ్వత స్సోమవృష్ణియం, భవవాజస్య సంగధే, ఓం భూర్భువస్సువః చంద్రగ్రహేహా గచ్ఛ. చంద్రగ్రహం, శ్వేతవర్ణం, శ్వేతగంధం, శ్వేతపుష్పం, శ్వేతమాల్యాంబరధరం, శ్వేతచ్ఛత్ర ద్వజపతాకాదిశోభితం, దివ్యరథసమారూఢం, మేరుం ప్రదక్షిణీ కుర్వాణం దశాశ్వరథవాహనం , ప్రత్యఙ్ముఖం, ద్విభుజం దండధరం, యామునదేశాధిపతిం, కిరీటినం సుఖాసీనం, పత్నీపుత్రపరివారసమేతం, గ్రహమండలే ప్రవిష్ట మస్మిన్నధి కరణే సూర్యగ్రహస్యాగ్నేయదిగ్భాగే, సమచతురశ్రమండలే స్థాపిత రజతప్రతిమారూపేణ చంద్రగ్రహ మావాహయామి, స్థాపయామి, పూజయామి.

ఓం అప్సు మే సోమో అబ్రవీ దంతర్విశ్వాని భేషజ, అగ్నించ విశ్వశంభువ మాపశ్చ విశ్వభేషజీః చంద్రగ్రహాధి దేవతాః సాంగాః సాయుధాః సవాహనాః సశక్తీః పుత్రపరివారసమేతాః చంద్రగ్రహస్య దక్షిణతః అపః మావాహయామి, స్థాపయామి, పూజయామి.

ఓం గౌరీ మిమాయ సలిలాని తక్ష త్యేకపదీ ద్విపదీ సా చతుష్పదీ, అష్టాపదీ నవపదీ బభూవుషీ సహస్రాక్షరా పరమేవ్యోమన్. చంద్రగ్రహ ప్రత్యధి దేవతాం, సాంగాం సాయుధం సవాహనం సశక్తిం పుత్రపరివారసమేతం చంద్రగ్రహస్యోత్తరతః గౌరీ మావాహయామి, స్థాపయామి, పూజయామి.

## అంగారక

అగ్నిర్మూర్థేత్యస్య మంత్రస్య విరూప ఋషిః అంగారక గ్రహో దేవతా, త్రిష్టు ప్ఛందః, యజమానస్య

ధిదేవతాప్రత్యధి దేవతా సహితాంగారక గరహ ప్రసాద సిద్ధ్యర్థే అంగారకగ్రహారాధనే వినియోగః

శ్లో//యామ్యే గదాశ్కతి ధరష్చ శూలీ ప్వరప్రదో యామ్యుముఖో తిరక్తః
కుజ స్త్వనంతీవిషయ స్త్రికోణ స్తస్మిన్ భరద్వాజకులే ప్రసూతః
రక్తాంబరో రక్తవపుః కిరీటి చతుర్భుజో మేషగమో గదాభృత్,
ధరాసుత శ్శక్తిధరశ్చ శూలీ సదా మమ స్యా ద్వరదః ప్రశాంతః

ఓం అగ్ని ర్మూర్ధా దివః కకుత్పతిః పృథివ్యా ఆయం,అపాగం రేతాగంసిజిన్వతి, ఓం భూర్భువస్సువః అంగారకగ్ర హేహాగచ్ఛ, అంగారకగ్రహం, రక్తవర్ణం, రక్త గంధం, రక్తపుష్పం, రక్తమాల్యాంబరధరం, రక్తచ్ఛత్ర ధ్వజపతకాది శోభితం, దివ్యరథసమారూఢాం, మేరుం ప్రదక్షిణీకుర్వాణం,మేషవాహనం, దక్షిణాభిముఖం, చతుర్భుజం, గదాశులశక్తిధరం, అవంతీ దేశాధిపతిం, భారద్వాజసగోత్రం, రాక్షసనామసంవత్సరే ఆషాడమాసే శుక్లపక్షే దశమ్యాం భౌమవాసరే అనూరాధానక్షత్రజాతం, మేష వృష్చిక రాశ్యాధిపతిం, కిరీటినం, సుఖాసీనం, పత్నీపుత్రపరివారసమేతం, గ్రహమండలే ప్రవిష్ట మస్మిన్నధికరణే, సూర్యగ్రహస్య దక్షిణదిగ్భాగే త్రికోణకారమండలే స్థాపితతామ్ర ప్రతిమారూపేణ అంగారకగ్రహ మావాహయామి స్థాపయామి పూజయామి.

ఓం స్యోనా పృథివి భవా నృక్షరా నివెశినీ, యచ్ఛాన శ్శర్మ సప్రధాః, అంగారక గ్రహస్య దక్షిణతః పృథివీ దక్షిణతః పృథివీ మావాహయామి స్థాపయామి పూజయామి.

ఓమ్ క్షేత్రస్య పతినా వయుగం. హితం నేవ జయామసి, గా మశ్వం పోషయిత్వా సనోమృడాతీదృశే, అంగారకగ్రహప్రత్యధిదేవతాం, క్షేత్రపాలకం, సాంగం సాయుధం, సవాహనం, సశక్తిం, పత్నీపుత్రపరివారసమేతం, అంగారక గ్రహస్యోత్తరతః క్షేత్రపాలక మావాహయామి స్థాపయామి పుజయామి.

## బుధ

ఉద్బుధ్యస్వే త్యస్య మంత్రస్య, ప్రస్కణ్వ ఋషిః, బుధగ్రహో దేవతా, త్రిష్టుప్ఛందః యజమానస్యాధిదేవతా, ప్రత్యధిదేవతాసహిత బుధగ్రహప్రసాదసిద్ధ్యర్థే బుధగ్రహారాధనే వినియోగః .

శ్లో//ఉదఙ్ముఖో మాగధదెశజాత శ్చాత్రేయగోత్ర శ్శరమండలస్థః
సఖడ్గ చర్మోరుగదాధరోజ్ఞ స్త్రీశానభాగే వరదస్సు పీతః

పీతాంబర పీతవపుః కిరిటీ చతుర్భుజో దండ ధరశ్చ సౌమ్యః
చర్మాసిధృక్సోమసుత్ స్సుమెరు స్సింహోధిరుఢో వరదో బుధశ్చ

ఓం ఉద్యుధ్య స్వాగ్నే ప్రతిజాగృహ్యేన మిష్టాపూర్తే సగం సృజాథామ యంచ, పునః కృణ్వగ్గ్ స్త్వాపితరం యువాన మన్వాతాగంసీ త్వయి తంతు మేతం , ఓం భూ ర్భువ స్సువః బుధగ్రహేహాగచ్చః బుధగ్రహం, పీతవర్ణం,పీతగంధం, పీతపుష్పం,పీతమాల్యాంబరధరం, పీతచ్ఛత్ర ధ్వజపతకాడి శోభితం, దివ్యరథసమారూఢం మేరుం ప్రదక్షిణికుర్వాణం సింహవాహనం, ఉదఙ్ముఖం, మగధదేశాధిపతిం, చతుర్భుజం, ఖడ్గచర్మాంబరధరం ఆత్రేయసగోత్రం, అంగీరసనామసంవత్సరే మార్గశిరమాసే శుక్లపక్షే సప్తమ్యాం సౌమ్యవాసరే పూర్వాభాద్రానక్షత్రజాతం, మిథునకన్యా రాశ్యాధిపతిం కిరీటినం, సుఖాసీనం, పత్నీపుత్రపరివారసమేతం, గ్రహమండలే ప్రవిష్టమస్మి న్నధికరణే సూర్యగ్రహస్య ఈశాన్యదిగ్భాగే బాణాకారమండలే, స్థాపితకాంస్యప్రతిఅమా రూపేణ బుధగ్రహ మావాహయామి స్థాపయామి పూజయామి.

Mulugu.com

ఓం ఇదం విష్ణు ర్విచక్రమే, త్రేధా నిదధే పదం – సమూఢ ముస్యపాగంసురే, బుధగ్రహాధిదేవతాం, విష్ణుం, సాంగాం, సాయుధం, సవాహనం, సశక్తిం, పత్నీపుత్రపరివారసమేతం, బుధగ్రహస్య దక్షిణతః విష్ణు మావాహయామి, స్థాపయామి, పూజయామి.

ఓమ్ సహస్రశీర్షా పురుషః, సహస్రాక్ష స్సహస్రపాత్, స భూమిం విశ్వతోవృత్వా, అత్యతిష్ఠద్దశాంగులమ్, బుదగ్రహప్రత్యధిదేవతాం నారాయణం, సాంగాం సాయుధం సవాహనం సశక్తిం పత్నీపుత్రపరివారసమేతం బుధగ్రహస్యోత్తరతః నారాయణ మావాహయామి, స్థాపయామి, పూజయామి.

## బృహస్పతి

బృహస్పతే అతియదర్యేత్యస్య మంత్రస్య, గృత్సమదఋషిః, బృహస్పతి గ్రహోదేవతా, త్రిష్టుప్ఛందః, యజమానస్య అధిదేవతా ప్రత్యధిదేవతా సహిత బృహస్పతి గ్రహప్రసాదసిద్యర్థే బృహస్పతి గ్రహారాధనే వినియోగః

శ్లో//సౌమ్యే సుదీర్ఘే చతురశ్రపీఠే రథేఙ్గరాః పూర్వముఖస్వభావః
దండాక్షమా లాజలపాత్రదారీ సింధాఖ్యదేశే వరద స్సుజీవః
పీతాంబరః పీతవపుః కిరీటి చతుర్భుజో దేవగురుః ప్రశాంతః

తథాసిదండం చ కమండలుం చ తథాక్ష సూత్రం వరదో స్తు మహ్యమ్.

ఓమ్ బృహస్పతె అతియదర్యో అర్హాద్యుమద్విభాతిక్రతుమజ్జనేషు, యద్దీదయచ్చవసర్త ప్రజాత తదస్మాను ద్రవిణం ధేహి చిత్రమ్ / ఓం భూ ర్భువ స్సువః బృహస్పతి గ్రహేహగచ్ఛ, బృహస్పతి గ్రహం, పీతవర్ణం,పీతగంధం, పీతపుష్పం,పీతమాల్యాంబరధరం, పీతచ్ఛత్ర ధ్వజపతకాడి శోభితం, దివ్యరథసమారూఢం మేరుం ప్రదక్షిణికుర్వాణం , పూర్వాభిముఖం,పద్మాసనస్థం, చతుర్భుజం, దండాక్షమాలా ధారిణిం, సింధు ద్వీపదేశాధిపతిం, అంగీరసగోత్రం, అంగీరసనామసంవత్సరే వైశాఖ మాసే శుక్లపక్షే ఏకాదశ్యాం గురువాసరే ఉత్తరా నక్షత్రజాతం, ధనుర్మీనరాశ్యధిపతిం, కిరీటినం, సుఖాసీనం, పత్నీపుత్ర పరివారసమేతం, గ్రహమండలే ప్రవిష్టమస్మి న్నదికరణే సూర్యగ్రహస్యోత్తరదిగ్భాగే దీర్ఘచతురస్రమండలే స్థాపిత త్రపుప్రతిమా రూపేణ బృహస్పతిగ్రహ మావాహయామి స్థాపయామి పూజయామి.

ఓం బ్రహ్మజ్ఞానం ప్రథమం పురస్తా ద్విసీమత స్సురచో వేన ఆవః, సబుధ్నియా ఉపమా అస్యవిష్ఠా స్సతశ్చ యోని మసత శ్చ వివః, బృహస్పతి గ్రహాధి దేవతాం బ్రహ్మాణం సాంగాం సాయుధం సవాహనం సశక్తిం పత్నీపుత్రపరివారసమేతం బృహస్పతిగ్రహస్య దక్షిణతః బ్రహ్మాణ మావాహయామి, స్థాపయామి, పూజయామి.

ఓం ఇంద్రం వో విశ్వత స్పరి హవామహే జనేభ్యః, అస్మాక మస్తు కేవలః, బృహస్పతి గ్రహ ప్రత్యధిదేవతాం, ఇంద్రం, సాంగాం సాయుధం సవాహనం సశక్తిం పత్నీపుత్రపరివారసమేతం బృహస్పతిగ్రహస్య ఉత్తరతః ఇంద్ర మావాహయామి, స్థాపయామి, పూజయామి.

### శుక్ర

శుక్రం తే అన్యదిత్యస్య మంత్రస్య, భరద్వాజ ఋషిః, శుక్రగ్రహో దేవతా, త్రిష్టుప్ఛందః, యజమానస్యాధిదేవతాప్రత్యధిదేవతా సహితశుక్రగ్రహ ప్రసాదసిద్ధ్యర్థే శుక్రగ్రహారాధనే వినియోగః .

శ్లో//ప్రాచ్యాం భృగు ర్భోజకటప్రదేశ స్స భార్గవః పూర్వముఖ స్వభావః
స పంచకోణేశ రథాధిరూఢో దండాక్ష మాలా వరదోంబు పాత్రః
శ్వేతాంబరః శ్వేతవపుః కిరీటి చతుర్భుజో దైత్యగురుః ప్రశాంతః
తథాసిదండం చ కమండలుం చ తథాక్షసూత్రం వరదో స్తు మహ్యమ్

ఓం శుక్రం తే అన్య ద్యజతం తే అన్య ద్విషురూపే అహనీ ద్యౌరివాసి, విశ్వా హి మాయా అవసి

స్వధా వో భద్రా తే పూష న్నిహ రాతి రస్తు. ఓం భూ ర్భువ స్సువః శుక్ర గ్రహేహచ్ఛ, శుక్రగ్రహం, శ్వేతవర్ణం, శ్వేతగంధం, శ్వేతపుష్పం, శ్వేతమాల్యాంబరధరం, శ్వేతచ్ఛత్రధ్వజపతకాదిశోభితం, దివ్యరథసమారూఢం, మేరుం ప్రదక్షిణీ కుర్వాణం, పూర్వాభిముఖం, పద్మాసనస్థం, చతుర్భుజం, దండాక్షమాలా జటావల్కలదారిణం, కాంభోజ దేశాదిపతిం భార్గవసగోత్రం, పార్థివసంవత్సరే శ్రావణమాసే శుక్లపక్షే అష్టమ్యాం భృగువాసరే, స్వాతీ నక్షత్రజాతం తులా వృషభరాశ్యాధిపతిం కిరీటినం సుఖాసీనం పత్నీపుత్రపరివారసమేతం, గరహమండలే ప్రవిష్ట మస్మిన్నధికరణే సూర్యగ్రహస్యప్రాగ్భాగే పంచకోణాకార మండలె స్థాపిత సీస ప్రతిమారూపేణ శుక్రగ్రహ మావాహయామి స్థాపయామి పూజయామి.

ఓమ్ ఇంద్రాణీ మాసు నారిషు సుపత్నీ మహ మశ్రవం,నహ్యస్యా అపరం చ న జరసా మరతే పతిః. శుక్రగ్రహాధిదేవతా మింద్రాణీం సాంగాం సాయుధం సవాహనం సశక్తిం పత్నీపుత్రపరివారసమేతం శుక్రగ్రహస్య దక్షిణతః ఇంద్రాణీ మావాహయామి, స్థాపయామి, పూజయామి.

Mulugu.com

ఓం ఇంద్ర మరుత్వ ఇహ పాహి సోమం యథా శార్యాతే అపిబస్సుతస్య, తవ ప్రణీతీ తవ శూర శర్మన్నా వివాసంతి కవయ స్సుయజ్ఞాః . శుక్రగ్రహ ప్రత్యధిదేవతాం ఇంద్రమరుత్వంతం సాంగాం సాయుధం సవాహనం సశక్తిం పత్నీపుత్రపరివారసమేతం శుక్రగ్రహస్య ఉత్తరతః ఇంద్రమరుత్వంత మావాహయామి, స్థాపయామి, పూజయామి.

## శనైశ్చర

శమగ్ని రగ్నిభి రిత్యస్య మంత్రస్య, ఇళింబిషిఋషిః, శనైశ్చరగ్రహో దేవతా, ఉష్ణిక్ఛందః, యజమానస్యాధిదేవతా ప్రత్యధిదేవతా సహిత శనైశ్చరగ్రహ ప్రసాద సిద్ధ్యర్థే శనైశ్చర గ్రహారాధనే వినియోగః .

శ్లో//చాపసానో గృధ్రరథ స్సువీలః ప్రత్యుఙ్ముఖః కాశ్యపజర్ఝ ప్రతీచ్యాం
సశూలచాపేషువరప్రదశ్చ సౌరాష్ట్రదేశే ప్రభవశ్చ సౌరీ
నీలద్యుతి ర్నీలవపుః కిరీటీ గృధ్రస్థితి శ్చాపకరో ధనుష్మాన్
చతుర్భుజ స్సూర్యసుతః ప్రశాంత స్సచాస్తు మహ్యం వరమందగామీ.

ఓం శమగ్ని రగ్నిభి స్కర చ్ఛన్న స్తపతు సూర్యః, శంవాతో వా త్వరపా అపశ్రిధః, ఓమ్ భూ ర్భువ స్సువః, శనైశ్చర గ్రహేహచ్ఛ, శనైశ్చరగ్రహం, నీలవర్ణం, నీలగందం, నీలపుష్పం, నీలమాల్యాంబరధరం, నీలచ్ఛత్రధ్వజపతాకాదిశోభితం, దివ్యరథసమారూఢం,మేరుం ప్రదక్షిణీ

కుర్వాణం, చాపాసనస్థం, ప్రత్యఙ్ముఖం, గృధ్రరథం, చతుర్భుజం శూలాయుధధరం, సౌరాష్ట్రదేశాధిపతిం, కాశ్యపసగోత్రం, విభవనామసంవత్సరే, పౌష్యమాసే శుక్లపక్షే, నవామ్యం స్థిరవాసరే భరణీనక్షత్రజాతం మకరకుంభరాశయాధిపతిం, కిరీటినం, సుఖాసీనం, పత్నీపుత్రపరివారసమేతం, గ్రహమండలే ప్రవిష్ట మస్మి న్నదికరణే సూర్యగ్రహస్య పశ్చిమదిగ్భాగే ధనురాకాం మండలే స్థాపితాయః ప్రతిరూపేణ శనైశ్చరగరహ మావాహయామి స్థాపయామి పూజయామి.

ఓం యమామ సోమగం సునుత యమాయ జుహుతా హవిః, యమగం హ యజ్ఞోగచ్ఛ త్యగ్నిదూతో అరం కృతః . శనైశ్చర్య గ్రహాధిదేవతాం యమం సాంగాం సాయుధం సవాహనం సశక్తిం పత్నీపుత్రపరివారసమేతం శనైశ్చరగ్రహస్య దక్షిణతః యమ మావాహయామి, స్థాపయామి, పూజయామి.

ఓం ప్రజాపతే న త్వదేతా న్యన్యో విశ్వాజాతాని పరి తా బభూవ, యత్కామాస్తే జుహుమస్తన్నో అస్తు వయుగ్గ్ స్యామ పతయో రయీణామ్. శనైశ్చర గ్రహప్రత్యధి దేవతాం ప్రజాపతిం సాంగాం సాయుధం సవాహనం సశక్తిం పత్నీపుత్రపరివారసమేతం శనైశ్చరగ్రహస్యోత్తరతః ప్రజాపతి మావాహయామి, స్థాపయామి, పూజయామి.

## రాహు

కయానిశ్చిత్రేత్యస్య మంత్రస్య, వామదేవ ఋషిః రాహుగ్రహో దేవతా, గాయత్రీ చ్ఛందః యజమానస్యాధి దేవతా ప్రత్యధి దేవతా సహిత రాహుగ్రహప్రసాదసిద్ధ్యర్థే రాహుగ్రహారాధనే వినియోగః .

శ్లో//పైఠీనసో బర్బరదేశజాత శ్శూర్పాసన స్సింహగత స్వభావః
యామ్యానసో నైర్ ఋతిది క్కరాళో వరప్రద శ్శూల సచర్మఖడ్గః
నీలాంబరో నీలవపుః కిరీటీ కరాళవక్త్రః కరవాలశూలీ
చతుర్భుజ శ్చర్మదరశ్చ రాహుస్సింహాధిరూఢో వరదో స్తు మహ్యామ్.

ఓం కయాన శ్చిత్ర అభువ దూతీ సదా వృధఃఅ స్సఖా, కయా శచిష్ఠయావృతా. ఓం భూ ర్భువ స్సువః రాహుగ్రహేహాగచ్ఛ, రాహుగ్రహం, నీలవర్ణం, నీలగందం, నీలపుష్పం, నీలమాల్యాంబరధరం, నీలచ్ఛత్రధ్వజపతాకాదిశోభితం, దివ్యరథసమారూఢం,మేరుం ప్రదక్షిణీ కుర్వాణం, నైర్ ఋతి ముఖం, శూర్పాసనస్థం చతుర్భుజం కరాళవక్త్రం ఖడ్గచర్మధరం

Mulugu.com

పైఠీనసగోత్రం బర్బరదేశాదిపతిం రాక్షసనామసంవత్సరే భాద్రపదమాసే కృష్ణపక్షే చతుర్దశ్యాం భానువాసరే విశాఖా నక్షత్రజాతం సింహరాశ్యాధిపతిం కిరీటినం సుఖాసీనం సశక్తిం పత్నీపుత్రపరివారసమేతం గరహమండలే ప్రవిష్ట మస్మి న్నదికరణే సూర్యగ్రహస్య నైర్ ఋతిదిగ్భాగే శూర్పాకార మండలే స్థాపిత లోహప్రతిమారూపేణ రాహుగ్రహ మావాహయామి స్థాపయామి పూజయామి.

ఓం ఆయుం గౌః పృశ్ని రక్రమీ దసద న్మాతరం పునః, పితరం చ ప్రియంత్సువః, రాహు గ్రహాధిదేవతాం సాంగాం సాయుధం సవాహనం సశక్తిం పత్నీపుత్రపరివారసమేతం రాహుగ్రహస్య దక్షిణతః గా మావాహయామి, స్థాపయామి, పూజయామి.

ఓం నమో అస్తు సర్పేభ్యో యే కేచ పృథివీ మను, యేంతరిక్షేయే దివి తేభ్య స్సర్పేభ్యో నమః . రాహుగ్రహప్రత్యాధిదేవతా సాంగాన్ సాయుధాన్ సవాహనాన్ సశక్తి పత్నీపుత్రపరివారసమేతాన్ రాహుగ్రహస్య ఉత్తరతః సర్పా నావాహయామి, స్థాపయామి, పూజయామి.

Mulugu.com

## కేతు

కేతుం కృణవన్నిత్యస్య మంత్రస్య, మధుచ్ఛంద ఋషిః కేతుగణో దేవతా గాయత్రీ చ్ఛందః, యజమానస్యాధిదేవతా ప్రత్యధిదేవతాసహిత కేతుగణప్రసాద సిద్ధ్యర్థే కేతుగణారాధనే వినియోగః .

శ్లో//ధ్వజాసనో జైమిని గోత్రజోంర్వేదేషు దేశేషు విచిత్రవర్ణః
యామ్యాననో వాయుదిషః ప్రఖడ్గచర్మాసిభి శ్చాష్టసుతశ్చ కేతుః
ధూమ్రో ద్విబాహు ర్వరదో గదాభృద్గృద్రాసనస్థో వికృతాననశ్చ
కిరీటకేయూర విభూషాంగ స్సచాస్తు మె కేతుగణః ప్రశాంతః

ఓం కేతుం కృణ్వ న్నకేతవే పేషో మర్యా అపేషసే, సముషద్భి రజాయథాః, ఓం భూ ర్భువ స్సువః కేతుగణేహాగచ్ఛ . కేతుగణం చిత్రవర్ణం చిత్రగంధం, చిత్రపుష్పం, చిత్రమాల్యాంబరధరం, చిత్రచ్ఛత్రధ్వజపతకాదిశోభితం దివ్యరథసమారూఢం మేరుమ ప్రదక్షిణీ కుర్వాణం ధ్వజాసనస్థం దక్షిణాభిముఖం అంతర్వేది దేశాధిపతిం ద్విబాహు గదాధారం జైమిని గోత్రం రాక్షసనామ సంవత్సరే చైత్రమాసే కృష్ణపక్షే చతుర్దశ్యా మిందువాసరే రేవతీనక్షత్రజాతం కర్కాటక రాశ్యాధిపతిం సింహాసనాసీనం గ్రహమండలే ప్రవిష్ట మస్మి న్నధికరణే సూర్యగ్రహస్య వాయువ్యదిగ్భాగే ధ్వజాకార మండలే స్థాపిత పంచలోహప్రతిమా రూపేణ కేతుగుణ మావాహయామి స్థాపయామి,

పూజయామి.

ఓం సచితచిత్రం చితయంత మస్మే చిత్రక్షత చిత్రతమం వయిాఓధాం,చంద్రం రయిం పురువీరం బృహంతం చంద్ర చంద్రాభిర్గృణతే దువస్వ.కెతుగణాధిదేవతాం చిత్రగుప్తం సాంగాం సాయుధం సవాహనం సశక్తిం పత్నీపుత్రపరివారసమేతం కేతుగణస్య దక్షిణతః చిత్రగుపత మావాహయామి, స్థాపయామి, పూజయామి.

ఓం బ్రహ్మదేవానాం పదవీః కవీనా మృషి ర్విప్రాణాం మహిషో మృగాణాం, శ్యేనో గృధ్రాణాగం స్వధితి ర్వనానాగం సోమః పవిత్ర మత్యేతి రేభన్.కేతుగణప్రత్యధిదేవతాం బ్రహ్మాణం సాంగాం సాయుధం సవాహనం సశక్తిం పత్నీపుత్రపరివారసమేతం కేతుగణస్యోత్తరతః బ్రహ్మాణ మావాహయామి, స్థాపయామి, పూజయామి.

అధిదేవతా ప్రత్యధిదేవతాసహితాదిత్యాది నవగ్రహ దేవతాభ్యో నమః, ధ్యాయామి, ఆవాహయామి, రత్న సింహాసనం సమ్ప్రయామి,పాద్యం సమ్ప్రయామి, అర్ఘ్యం సమ్ప్రయామి, ఆచమనీయం సమ్ప్రయామి, స్నానం సమ్ప్రయామి, శుద్ధాచమనీయం సమ్ప్రయామి, వస్త్రం సమ్ప్రయామి, యజ్ఞోపవీతం సమ్ప్రయామి, గంధం సమ్ప్రయామి,అక్షతాన్ సమ్ప్రయామి, పుష్పాణి సమ్ప్రయామి, ధూప మాఘ్రాపయామి,దీపం దర్శయామి,నైవేద్యం సమ్ప్రయామి, తాంబూలం సమ్ప్రయామి, మంత్రపుష్పం సమ్ప్రయామి.

అధిదేవతా ప్రత్యధిదేవతాసహితాదిత్యాది నవగ్రహ దేవతా ప్రసాదసిద్ధి రస్తు.

ఇంద్రాద్యష్టదిక్పాలక పూజ

ఓం ఇంద్రం వో విశ్వతస్పరిహవామహే జనేభ్యః, అస్మాకమస్తు కేవలః, సాంగాం సాయుధాం సవాహనం సశక్తిం పత్నీపుత్ర పరివార సమేతం ఇంద్రం దిక్పాలక మావాహయామి స్థాపయామి, పూజయామి.

ఓం అగ్నిం దూతం వృణీమహే హోతారం విశ్వవేదసం; అస్యయజ్ఞస్య సుక్రతుమ్.సాంగాం సాయుధాం సవాహనం సశక్తిం పత్నీపుత్ర పరివార సమేతం ఇంద్రం దిక్పాలక మావాహయామి స్థాపయామి, పూజయామి.

ఓం యమాయ సోమగం సునుత యమాయ జుహుతాహవిః, యమగం హయజ్ఞో గచ్ఛ త్యగ్నిదూతో అరంకృతః, సాంగాం సాయుధాం సవాహనం సశక్తిం పత్నీపుత్ర పరివార సమేతం

యమం దిక్పాలక మావాహయామి స్థాపయామి, పూజయామి.

ఓమ్ మూషుణః పరా పరానిర్ళతి ద్రుహణా వధీత్, పదీష్ట తృష్టయా సహ, సాంగాం సాయుధాం సవాహనం సశక్తిం పత్నీపుత్ర పరివార సమేతం నిర్ ఋతిం దిక్పాలక మావాహయామి స్థాపయామి, పూజయామి.

ఓం ఇమం మే వరుణ శ్రుధీ హవ మద్యా చ మృడయ, త్వామవస్యురాచకే. సాంగాం సాయుధాం సవాహనం సశక్తిం పత్నీపుత్ర పరివార సమేతం వరుణం దిక్పాలక మావాహయామి స్థాపయామి, పూజయామి.

ఓం తవవాయ వృతస్పతే త్వష్టుర్జామాత రద్భుత, ఆవాంస్యా వృణీమహే. సాంగాం సాయుధాం సవాహనం సశక్తిం పత్నీపుత్ర పరివార సమేతం వాయుం దిక్పాలక మావాహయామి స్థాపయామి, పూజయామి.

Mulugu.com

ఓం సోమో ధేనుగం సోమో అర్వంత మాశుగం సోమో వీరం కర్మణ్యం దదాతు, సాదన్యం వితథ్యగం సభేయం పితు శ్రవణం యో దదాశదస్మై. సాంగాం సాయుధాం సవాహనం సశక్తిం పత్నీపుత్ర పరివార సమేతం కుబేరం దిక్పాలక మావాహయామి స్థాపయామి, పూజయామి.

ఓం తమీశానం జగతస్తస్థుషస్పతిం ధియం జిన్వమవసే హూమహేవయం, పూషానో యథా వేదసామ సద్వృధే రక్షితాపాయు రదబ్ద స్వస్తయే. సాంగాం సాయుధాం సవాహనం సశక్తిం పత్నీపుత్ర పరివార ఈశానం ఇంద్రం దిక్పాలక మావాహయామి స్థాపయామి, పూజయామి.

ఇంద్రాద్యష్టదిక్పాలకదేవతాభ్యోనమః ధ్యాయామి,అవాహయామి, రత్నసింహాసనం సమర్పయామి, పాద్యం సమర్పయామి, అర్ఘ్యం సమర్పయామి, ఆచమనీయం సమర్పయామి, స్నపయామి, వస్త్రం సమర్పయామి, యజ్ఞోపవీతం సమర్పయామి, గంధం సమర్పయామి, అక్షతాన్ సమర్పయామి, పుష్పాణి సమర్పయామి, ధూపమాఘ్రాపయామి, దీపం దర్శయామి, నైవేద్యం సమర్పయామి, తాంబూలం సమర్పయామి, మంత్రపుష్పం సమర్పయామి.

ఇంద్రాద్యష్ట దిక్పాలక దేవతాప్రసాద సిద్ధిరస్తు.

ప్రాణప్రతిష్ఠపన మంత్రము

పంచామృత శోధనమ్

(సత్యనారాయణ ప్రతిమన తమలపాకుపై ఉంచి ఈ క్రింది విధముగా పంచామృతములతో శోధనము చేయవలెను. )

ఆప్యాయ స్వేతి క్షీరమ్, ఆప్యాయస్వ సమేతు తే విశ్వత స్సోమ వృష్ణియం, భవావాజస్య సంగధే. 2. దధిక్రావ్ ణ్ణో ఇతి దధి, దధిక్రావ్ ణ్ణో అకారిషం జిష్ణోరశ్వస్య వాజినః, సురభినో ముఖాకార త్రృణ ఆయూగంషి తారిషత్. 3. శుక్రమసీత్యాజ్యం; శుక్ర మసి జ్యోతి రసి తేజోసి దేవో వస్సవితోత్పునా త్వచ్ఛిద్రేణ పవిత్రేణ వసోస్సూర్యస్య రశ్మిభిః. 4. మధు వాతా ఋతాయతే ఇతి మధు; మధు వాతా ఋతాయతే మధు క్షరంతి సింధవః . మాధ్వీ ర్న స్సంత్వోషధీః, మధు నక్త ముతోషసి మధుమ త్పార్థివగం రజః, మధు దౌరస్తునః పితా, మధుమాన్నో వనస్పతి ర్మధుమాగం అస్తు సూర్యః, మాధ్వీ ర్గావో భవంతు నః. 5. స్వాదుః పవస్వ దివ్యాయ జన్మనే స్వాదు రింద్రాయ సుహవేతు నామ్నే, స్వాదు ర్మిత్రాయ వరుణాయ వాయవే – బృహస్పతయే మధుమాగం అధాభ్యః .

తాశ్శర్కరాభవంస్తచ్ఛర్కరాణాగం శర్కరత్వం వజ్రోవైశర్కరాః పశురగ్నిర్యచ్ఛర్కరాభి రగ్నిం పరిమినోతి వజ్రేణై వాస్మైపశూన్ పరిగృహ్ణాతి తస్మాద్వజ్రేణ పశవః పరిగృహీతాస్తస్మాత్ స్థేయాన స్తేయ సోనోప హరతి. అత్ర సప్తాభిః పశుకామస్య. (ఇతి శర్కరా) 6. యాఃఫలినీర్యా అఫలా అపుష్పా యాశ్చపుష్పిణీః బృహస్పతి ప్రసూతాస్తానో ముంచంత్వగ్ హసః ( ఇతి ఫలోదకం = పండ్లరసం, లేక కొబ్బరినీళ్ళు )

ఇతి పంచామృతస్నానం.

అపోహిష్ఠేతి శుద్ధోదకస్నానం, అపోహిష్ఠామయోభువ స్తాన ఊర్జేదధాతన, మహేరణాయ చక్షసే, యో వశ్శివతమోరస స్తస్యభాజయతేహనః ఉశతీరివ మాతరః, తస్మా అరంగ మామవో యస్యక్షయాయ జిన్వథ, అపో జనయథా చ నః .

ప్రాణప్రతిష్ఠాపన

ఓం అస్య శ్రీ ప్రాణప్రతిష్ఠాపన మహామంత్రస్య, బ్రహ్మావిష్ణు మహేశ్వరా ఋషయః, ఋగ్యజుస్సామాథర్వణాని ఛందాంసి, ప్రాణశ్శక్తిః, పరా దేవతా, హ్రాం బీజం, హ్రీం శక్తిః, క్రోం కీలకం, శ్రీ సత్యనారాయణ ప్రాణప్రతిష్ఠా సిద్ధ్యర్థే జపే వినియోగః హ్రాం అంగుష్ఠాభ్యాం నమః, హ్రీం తర్జనీభ్యాం నమః, హ్రూం మధ్యమాభ్యాం నమః, హ్రైం అనామికాభ్యాం నమః, హ్రౌం కనిష్ఠికాభ్యాం నమః, హ్రః కరతలకరపృష్ఠాభ్యాం నమః, హ్రాం హృదయాయ నమః, హ్రీం శిరసే స్వాహా, హ్రూం శిఖాయై వషట్, హ్రైం కవచాయ హుం, హ్రౌం నేత్రత్రయాయ వౌషట్. హ్రః అస్త్రాయ ఫట్, ఓం

భూర్భువ స్సువ రోమితి దిగ్బంధః.

ధ్యానమ్

శ్లో // శాంతాకారం భుజగశయనం పద్మనాభం సురేశం
విశ్వాకారం గగనసదృశం మేఘవర్ణం శుభాంగం
లక్ష్మీకాంతం కమలనయనం యోగి హృద్ధ్యానగమ్యం
వందే విష్ణుం భవభయహరం సర్వలోకైకనాథమ్.

ఓం ప్రాం ప్రీం క్రోం యం రం లం వం శం షం సం హం ళం క్షం శ్రీ సత్యనారాయణ సర్వేంద్రియాణి వాఙ్మనశ్చక్షుశ్శ్రోత జిహ్వాఘ్రాణా ఇహైవాగత్య సుఖం చిరం తిష్టంతు స్వాహా, ఓం అసునీ తే పున రస్మాసు చక్షుః పునః ప్రాణ మిహనో ధేహి భోగం జ్యో కృశ్యేమ సూర్య ముచ్చరంత మనుమతే మృడయా న స్స్వస్తి / అమృతం వై ప్రాణాః అమృత మాపః ప్రాణానేవ యథాస్థాన ముపహ్వాయతే.సాంగాం సాయుధం సవాహనం సశక్తిం పత్నీపరివారసమేతం శ్రీ రమాసహిత సత్యనారాయణ స్వామిన మావాహయామి, స్థాపయామి, పూజయామి.
(సమాప్తం.)

Mulugu.com

# శ్రీ సత్యనారాయణ పూజ

**కలశారాధనం**

శ్లో // కలశస్యముఖే విష్ణుః కంఠేరుద్ర స్సమాశ్రితః
మూలే తత్రోస్థితోబ్రహ్మ మధ్యేమాతృగణా స్మృతాః
కుక్షౌ తు సాగరా స్సర్వే సప్తద్వీపా వసుందరా
ఋగ్వేదోథ యజుర్వేద స్సామవేదోహ్యథర్వణః
అంగైశ్చ సహితాస్సర్వే కలశాంబు సమాశ్రితాః

**(కలశపాత్రకు గంధము,కుంకుమబొట్లు పెట్టి పుష్పాక్షతలతో అలంకరింపవలెను.**
**కలశపాత్రపై కుడిఅరచేయినుంచి ఈ క్రిందిమంత్రము చదువవలెను.)**

శ్లో // గంగేచ యమునే చైవ గోదావరి సరస్వతి

నర్మదే సింధు కావేరి జలేస్మిన్ సన్నిధిం కురు
ఆయాంతు దేవపూజార్థం – మమ దురితక్షయకారకాః
కలశోదకేన పూజాద్రవ్యాణి దైవమాత్మానంచ సంప్రోక్ష్య

**(కలశములోని జలమును పుష్పముతో దేవునిపైనా, పూజాద్రవ్యములపైన,తమపైన జల్లుకొనవలెను.)**

**ధ్యానం:**

**(పుష్పము చేతపట్టుకొని)**

శ్లో // ధ్యాయే త్సత్యం గుణాతీతం గుణత్రయసమన్వితం,
లోకనాథం త్రిలోకేశం కౌస్తుభాభరణం హరిమ్
పీతాంబరం నీలవర్ణం శ్రీవత్సపదభూషితమ్
గోవిందం గోకులానందమ్ బ్రహ్మా ద్యైర్యభిపూజితమ్
శ్రీ రమా సత్యనారాయణస్వామినే నమః ధ్యాయామి.

**(పుష్పము వేయవలెను).**

**ఆవాహనం:**

ఓం సహస్రశీర్ షా పురుషః, సహస్రాక్ష స్సహస్రపాత్,
స భూమిం విశ్వతోవృత్వా, అత్యతిష్ఠ ద్దశాంగులమ్.
శ్లో // జ్యోతి శ్శాంతం సర్వలోకాంతరస్థం ఓంకారాఖ్యం యోగిహృద్ధ్యానగమ్యం
సాంగం శక్తిం సాయుధం భక్తసేవ్యం సర్వాకారం విష్ణు మావాహయామి.
శ్రీ రమా సత్యనారాయణ స్వామినే నమః, ఆవాహయామి.

**(పుష్పము వేయవలెను).**

**ఆసనం:**

ఓంపురుష ఏవేదగం సర్వం, య ద్భూతం యచ్చ భవ్యం,
ఉతామృతత్వ స్యేశానః యదన్నేనాతి రోహతి.
శ్లో// కల్పద్రుమూలే మణివేదిమధ్యే సింహాసనం స్వర్ణమయం విచిత్రం

Mulugu.com

విచిత్ర వస్త్రావృత మచ్యుత ప్రభో – గృహాణ లక్ష్మీ ధరణీ సమన్విత
శ్రీ రమా సత్యనారాయణ స్వామినే నమః రత్న సింహాసనం సమర్పయామి.

**(అక్షతలు వేయవలెను.)**

**పాద్యం:**

ఏతావా నస్య మహిమా, అతో జ్యాయాగ్ శ్చపూరుషః,
పాదోస్య విశ్వభూతాని, త్రిపాదస్యామృతం దివి.
శ్లో// నారాయణ నమోస్తుతే నరకార్ణవతారక
పాద్యం గృహేణ దేవేశ మమ సౌఖ్యం వివర్ధయ
శ్రీ రమా సత్యనారాయణ అవామినే నమః, పాదయోః పాద్యం సమర్పయామి.

Mulugu.com

**(నీరు చల్లవలెను.)**

**అర్ఘ్యం:**

త్రిపాదూర్ధ్వ ఉదైత్పురుషః, పాదో స్యేహాభవాత్పునః,
తతోవిష్వజ్ వ్యక్రామత్, సాశనానశనే అభి.
శ్లో // వ్యక్తావ్యక్తస్వరూపాయ హృషీకపతయే నమః
మయా నివేదితో భక్త్యా హ్యర్ఘ్యోయం ప్రతిగృహ్యతామ్
శ్రీ రమా సత్యనారాయణ స్వామినే నమః, హస్తయో రర్ఘ్యం సమర్పయామి.

**(నీరు చల్లవలెను.)**

**ఆచమనం:**

చంద్రాం ప్రభాసాం యశసా జ్వలంతిం శ్రియంలోకేదేవజుష్టా ముదారం
తాం పద్మినీం శరణమహం ప్రపద్యే అలక్ష్మీ ర్మేనశ్యతాం త్వాం వృణే.

తస్మా ద్విరా దజాయత, విరాజో అధిపూరుషః, స జాతో అత్యరిచ్యత, పశ్చా ద్భూమి మథో పురః.

శ్లో// మందాకిన్యాస్తు యద్వారి సర్వపాపహరం శుభం

తదిదం కల్పితం దేవ సమ్య గాచమ్యతాం విభో
శ్రీ రమా సత్యనారాయణ స్వామినే నమః, ముఖే ఆచమనీయం సమర్పయామి.

**(నీరు చల్లవలెను.)**

**స్నానం:**

యత్పురుషేణ హవిషా, దేవా యజ్ఞ మతన్వత, వసంతో అస్యాసీదాజ్యం, గ్రీష్మ ఇధ్మ శ్శర ద్ధవిః.
శ్లో // తీర్థోదకైః కాంచనకుంభసంస్థై స్సువాసితైర్దేవ కృపారసార్ద్రైః
మయార్పితం స్నానవిధిం గృహాణ పాదాబ్జనిష్ఠ్యూతనదీప్రవాహ
శ్రీ రమా సత్యనారాయణ స్వామినే నమః, స్నానం సమర్పయామి.

**(నీరు చల్లవలెను.)**

Mulugu.com

**శుద్ధోదకస్నానం:**

అపోహిష్ఠామయోభువ స్తాన ఊర్జేదధాతన, మహేరణాయ చక్షసే, యో వశ్శివతమోరస స్తస్యభాజయతేహనః ఉశతీరివ మాతరః, తస్మా అరంగ మామవో యస్యక్షయాయ జిన్వథ, అపో జనయథా చ నః .

శ్లో// నదీనాం చైవ సర్వసా మానీతం నిర్మలోదకం
స్నానం స్వీకురు దేవేశ మయా దత్తం సురేశ్వర
శ్రీ రమా సత్యనారాయణ స్వామినే నమః, శుద్ధోదక స్నానం సమర్పయామి.
స్నానాంతరం సుద్ధాచమనీయం సమర్పయామి.

**(నీరు చల్లవలెను.)**

**వస్త్రం:**

సప్తాస్యాస న్పరిధయః, త్రిస్సప్త సమిధః కృతాః, దేవా య ద్యజ్ఞం తన్వానాః, అబధ్న స్పురుషం పశుమ్.
శ్లో// వేదసూక్తసమాయుక్తే యజ్ఞసామ సమన్వితే
సర్వవర్ణప్రదే దేవ వాససీ ప్రతిగృహ్యతామ్

శ్రీ రమా సత్యనారాయణ స్వామినే నమః, వస్త్రయుగ్మం సమర్పయామి.

**ఉపవీతం:**

తం యజ్ఞం బర్హిషి ప్రౌక్ష్న, పురుషం జాతమగ్రతః, తేన దేవా అయజంత, సాధ్యా ఋషయశ్చ యే.

శ్లో // బ్రహ్మావిష్ణు మహేశైశ్చ నిర్మితం బ్రహ్మసూత్రకం
గృహాణ భగవన్ విష్ణో సర్వేష్టఫలదో భవ
శ్రీ రమా సత్యనారాయణ స్వామినే నమః, యజ్ఞోపవీతం సమర్పయామి.

**గంధం:**

తస్మా ద్యజ్ఞా త్సర్వ హుతః, సంభృతం పృషదాజ్యం, పశూగ్ స్తాగ్ శ్చక్రేవాయవ్యాన్, అరణ్యాన్ గ్రామాశ్చయే.

Mulugu.com

శ్లో // శ్రీఖండం చందనం దివ్యం గంధాఢ్యం సుమనోహరం
విలేపనం సురశ్రేష్ఠ ప్రీత్యర్థం ప్రతిగృహ్యతామ్
శ్రీ రమా సత్యనారాయణ స్వామినే నమః, దివ్య శ్రీ చందనం సమర్పయామి.

(గంధం చల్లవలెను.)

**ఆభరణములు:**

తస్మా ద్యజ్ఞా త్సర్వహుతః, ఋచ స్సమాని జజ్ఞిరే తస్మాత్, తస్మా జ్జాతా ఆజావయః.

శ్లో// మల్లికాది సుగంధీని మాలత్యాదీనివైప్రభో
మయాహృతాని పూజార్థం పుష్పాణి ప్రతిగృహ్యతామ్
శ్రీ రమా సత్యనారాయణ అవామినే నమః, పుష్పాని సమర్పయామి.

**(పుష్పములు సమర్పించవలెను)**

**పుష్పసమర్పణం (పూలమాలలు):**

తస్మాదశ్వా అజాయన్త| యేకేచో భయాదతః||
గావోహజజ్జిరే తస్మాత్| యస్మాజ్జాతా అజావయః
శ్రీ రమా సత్యనారాయణ స్వామినే నమః, పుష్పై పూజయామి
తులసీ కుందమన్దార పారిజాతాం బుజైర్యుతాం|
వనమాలాం ప్రదాస్యామి గృహాన జగదీస్వరా
శ్రీ రమా సత్యనారాయణ స్వామినే నమః, వనమాలాం సమర్పయామి

**(పుష్పాములు వేయవలెను)**

**అథాంగపూజా:**

ఓం కేశవాయ నమః, పాదౌ పూజయామి
ఓం గోవిందాయ నమః, గుల్ఫౌ పూజయామి
ఓం అనఘాయ నమః, జానునీ పూజయామి
ఓం ఇందిరాపతయే నమః, జంఘే పూజయామి
ఓమ్ జనారధనాయ నమః, ఊరూ పూజయామి
ఓమ్ జనార్దనాయ నమః, కటిం పూజయామి
ఓం కుక్షిస్థాఖిలభువనాయ నమః, ఉదరం పూజయామి
ఓం లక్ష్మీవక్షస్స్థలాలయాయ నమః, హృదయం పూజయామి
ఓం శంఖచక్రగదా శార్ జ్గ పాణయే నమః, బాహున్ పూజయామి
ఓం కంబుకంఠాయ నమః, కంఠం పూజయామి
ఓం కుందకుట్మలదంతాయ నమః, దంతా న్పూజయామి
ఓం పూర్ణేందు నిభ వక్త్రాయ నమః. వక్త్రం పూజయామి
ఓం నాసాగ్రమౌక్తికాయ నమః, నాసికం పూజయామి
ఓం సూర్యాచంద్రాగ్ని ధారిణే నమః, నేత్రే పూజయామి
ఓం సహస్రశిరసే నమః, శిరః పూజయామి
ఓం శ్రీ సత్యనారాయణ స్వామినే నమః , సర్వాంణ్యాంగాని పూజయామి.

**తదుపరి ఇక్కడ స్వామి అష్టోత్తరము చదువవలెను.**

Mulugu.com

తదుపరి ఈ క్రింది విధము గా చేయవలెను

**ధూపం:**

య త్పురుషం వ్యదధుః, కతిధా వ్యకల్పయన్,
ముఖం కి మస్య కౌ బాహూ, కా వూరూ పాదా వుచ్యేతే.
శ్లో// దశాంగం గగ్గులూపేతం సుగంధం సుమనోహరం,
ధూపం గృహాణ దేవేశ సర్వ దేవనమస్కృత.
శ్రీ రమా సత్యనారాయణ స్వామినే నమః, ధూప మాఘ్రాపయామి.

**(ఎడమచేతితో గంటను వాయించవలెను)**

**దీపం:**

Mulugu.com

బ్రాహ్మణోస్య ముఖ మాసీత్, బాహూరాజన్యః కృతః
ఊరూ త దస్య య ద్వైశ్యః, పద్భ్యాగం శూద్రో అజాయుత
శ్లో// ఘృతత్రివర్తిసంయుక్తం వహ్నినా యోజితం ప్రియం
దీపం గృహాణ దేవేశ త్రైలోక్యతిమిరాపహమ్
శ్రీ రమా సత్యనారాయణ స్వామినే నమః, దీపం దర్శయామి.
దూపదీపానంతరమ్ శుద్ధాచమనీయం సమర్పయామి.

**(ఎడమచేతితో గంటను వాయించవలెను)**

**నైవేద్యం:**

చంద్రమా మనసో జాటహః, చక్షో స్సూర్యో అజాయుత,
ముఖా దింద్ర శ్చాగ్నిశ్చ, ప్రాణా ద్వాయు రజాయత.

శ్లో// సౌవర్ణస్థాలిమధ్యే మణిగణఖచితే గోఘృతాతాన్ సుపక్వాన్
భక్ష్యాన్ భోజ్యాంశ్చ లేహ్యా నపరిమితరసాన్ చోష్య మన్నం నిధాయ,
నానాశాకై రుపేతం దధిమధు సగుడ క్షీర పానీయయుక్తం
తాంబూలం చాపి విష్ణోః ప్రతిదివస మహం మానసే కల్పయామి.

రాజాన్నం సూపసంయుక్తం శాకచోష్యసమన్వితం, ఘృత భక్ష్య సమాయుక్తం నైవేద్యం ప్రతి గృహ్యతామ్.

**(మహా నైవేద్యం కొరకు ఉంచిన పదార్ధముల చుట్టూ నీరు చిలకరించుచూ.)**

ఓం భూర్భువ స్సువః, ఓం త తసవితు ర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి, ధియో యోనః ప్రచోదయాత్, సత్యం త్వర్తేన పరిషించామి, అమృతమస్తు, అమృతోపస్తరణ మసి,

**(మహా నైవేద్య పదార్ధముల పై కొంచెం నీరు చిలకరించి కుడిచేతితో సమర్పించాలి.)**

**(ఎడమచేతితో గంటను వాయించవలెను)**

ఓం ప్రాణాయస్వాహా – ఓం అపానాయ స్వాహా,
ఓం వ్యానాయ స్వాహా ఓం ఉదనాయ స్వాహా
ఓం సమనాయ స్వాహా ఓం బ్రహ్మణే స్వాహా.
శ్రీ రమా సత్యనారాయణ స్వామినే నమః, మహా నైవేద్యం సమర్పయామి
మధ్యే మధ్యే పానీయం సమర్పయామి.
అమృతాభిధానమపి – ఉత్తరాపోశనం సమర్పయామి
హస్తౌ పక్షాళయామి – పాదౌ ప్రక్షాళయామి – శుద్ధాచమనీయం సమర్పయామి.

**తాంబూలం:**

నాభ్యా ఆసీ దంతరిక్షం, శీర్ష్ణో దౌ స్సమవర్తత,
పద్భ్యాం భూమి ర్దిశ శ్రోత్రాత్, తథా లోకాగం అకల్పయన్
శ్లో // పూగీఫలై స్సకర్పూరై ర్నాగవల్లీదళై ర్యుతం
ముక్తాచూర్ణ సమాయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతామ్.
శ్రీ రమా సత్యనారాయణ స్వామినే నమః, తాంబూలం సమర్పయామి.

**నీరాజనం:**

ఓం వేదాహమేతం పురుషం మహాంతం,
ఆదిత్యవర్ణం తమసస్తుపారే,
సర్వాణి రూపాణి విచిత్యధీరః,

నామాని కృత్వాభివదన్ యదాస్తే.
నర్య ప్రజాం మే గోపాయ
అమృతత్వాయ జీవసే.
జాతాం జనిష్యమాణాం చ. అమృతే సత్యే ప్రతిష్ఠితాం,
అథర్వపితుం మే గోపాయ. రసమన్న మిహాయుషే,
అదబ్ధాయో శీతతనో. అవిషం నః పితుం కృణు.
శగ్గ్ స్య పశూన్ మే గోపాయ. ద్విపాదోయే చతుష్పదః.
అష్టాశఫాష్చ య ఇహగ్నే. యే చైకశఫా అశుగాః.
సప్రథ సభాం మే గోపాయ. యే చ సభ్యాస్సభాసదః.
తా నింద్రియావతః కురు. సర్వ మాయు రు పాసతాం.
అహే బుధ్నియ మంత్రం మే గోపాయ, యమృషయ స్త్రైవిదా విదుః.
ఋచస్సామాని యజూగంషి, సాహి శ్రీ రమృతాసతామ్.
మానో హిగంసీ జ్ఞాతవేదో గా మశ్వం పురుషం జగత్
అభిభ్ర దగ్న అగహి శ్రియా మా పరిపాతయ,
సమ్రాజం చ విరాజం చ అభిశ్రీ ర్యాచ నో గృహే.
లక్ష్మీ రాష్ట్రస్య యా ముఖే తయా మా సగం సృజామసి.
సంతత శ్రీరస్తు సర్వమంగళాని భవంతు, నిత్యశ్రీరస్తు, నిత్యమంగళాని భవంతు.

శ్లో// నీరాజనం గృహాణేదం పంచవర్తి సమన్వితం
తేజోరాశిమయం దత్తం గృహాణ త్వం సురేశ్వర.
శ్రీ రమా సత్యనారాయణ స్వామినే నమః కర్పూర నీరాజనం సమర్పయామి.

**(ఎడమచేతితో గంటను వాయించుచూ కుడిచేతితో హారతి నీయవలెను)**

**మంత్రపుష్పమ్:**

ఓం ధాతా పురస్తాద్యముదాజహార,
శక్రః ప్రవిద్వాన్ ప్రదిశ శ్చతస్రః
తమేవం విద్యానమృత ఇహ భవతి,
నాన్యః పంథా అయనాయ విద్యతే.

Mulugu.com

ఓం సహస్ర శీర్ షం దేవం విశ్వాక్షం విశ్వశంభువం,
విశ్వం నారాయణం దేవ మక్షరం పరమం పదం.
విశ్వతః పరమాన్నిత్యం విశ్వం నారాయణగం హరిం.
విశ్వమేవేదం పురుషస్త ద్విశ్వముఅపజీవతి,
పతిం విశ్వస్యాత్మేశ్వరగం శాశ్వతగం శివమచ్యుతం
నారాయణం మహాజ్ఞేయం విశ్వాత్మానం పరాయణం,
నారాయణ పరోజ్యోతి రాత్మా నారాయణః పరః,
నారాయణ పరంబ్రహ్మ తత్త్వం నారాయణః పరః
నారాయణపరో ధ్యాతా ధ్యానం నారాయణః పరః
యచ్చకించిజ్జగ త్సర్వం దృశ్యతే శ్రూయతే పివా,
అంతర్బహిశ్చ త త్సర్యం వ్యాప్య నారాయణ స్స్థితః
అనంతమవ్యయం కవిగం సముద్రేంతం విశ్వశంభువం
పద్మకోశ ప్రతీకాశగం హృదయం చాప్యధోముఖం,
అధోనిష్ట్యా వితస్త్యాన్తే నాభ్యాముపరి తిష్ఠతి,
జ్వాలామాలా కులం భాతి విశ్వస్యాయతనం మహత్,
సన్తతగం శిలాభిస్తు లంబత్యాకోశ సన్నిభం.
తస్యాన్తే సుషిరగం సూక్ష్మం తస్మిన్ త్సర్వం ప్రతిష్ఠితం,
తస్య మధ్యే మహా నగ్ని ర్విశ్వార్చి ర్విశ్వతోముఖః.
సోగ్రభు గ్విభజ న్తిష్ఠ న్నాహార మజరః కవిః
తిర్యగూర్ధ్వ మధశ్శాయీ రశ్మయస్తస్య సంతతా,
సంతాపయతి స్వం దేహ మాపాదతలమస్తగః,
తస్య మధ్యే వహ్నిశిఖా అణీయోర్ధ్వా వ్యవస్థితః,
నీలతోయదమధ్యస్థా ద్విద్యుల్లేఖేవ భాస్వరా,
నీవారశూకవ త్తన్వీ పీతా భాస్వత్యణూపమా,
తస్య శ్శిఖాయా మధ్యే పరమాత్మా వ్యవస్థితః,
స బ్రహ్మ స శివ స్స హరిస్సేంద్ర స్సోక్షరః పరమః స్వరాట్.
రాజాధిరాజాయ ప్రసహ్య సాహినే,
నమో వయం వై శ్రవణాయ కుర్మహే
స మే కామా న్కామకామాయ మహ్యం

Mulugu.com

కామేశ్వరోవైశ్రవణో దదాతు.
కుబేరాయవైశ్రవణాయ, మహారాజాయ నమః
తద్విష్ణో పరమం పదగం సదా పశ్యంతి సూరయః, దివీచ చక్షురాతతం,
తద్విప్రాసో విపన్యవో జాగృవాంస స్సమింధతే విష్ణోర్యత్పరమం పదమ్.
నారాయణాయ విద్మహే వాసుదేవాయ దీమహి, తన్నో విష్ణః ప్రచోదయాత్ /
శ్రీ రమా సత్యనారాయణ స్వామినే నమః, సువర్ణ మంత్రపుష్పం సమర్పయామి.
( అని మంత్ర పుష్పం సమర్పించి లేచి నిలబడి ముకళితహస్తులై )

**ప్రదక్షిణ**

**(కుడివైపుగా 3 సార్లు ప్రదక్షిణం చేయవలెను)**

శ్లో//యానకాని చ పాపాని జన్మాంతర కృతాని చ
తాని తాని ప్రణశ్యంతి ప్రదక్షిణ పదేపదే
పాపోహం పాపకర్మాహం పాపాత్మ పాపసంభవ
త్రాహిమాం కృపయా దేవి శరణాగత వత్సల
అన్యథా శరనం నాస్తి త్వమేవ శరణం మమ
తస్మాత్ కారుణ్య భావేన రక్ష రక్ష జనార్దన
ప్రదక్షిణం కరిష్యామి సర్వభ్రమనివారణం.
సంసారసాగరా న్మాం త్వ ముద్ధరస్వ మహాప్రభో.
శ్రీ రమా సత్యనారాయణ స్వామినే నమః, ప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి.
ఛత్రం ధారయామి
చామరైః ధారయామి
గీతం శ్రావయామి
నృత్యం శ్రావయామి
ఆందోళికా మారోపయామి
సమస్త రాజోపచారాన్ సమర్పయామి.

**సాష్టాంగ నమస్కారం:**

శ్రీ రమా సత్యనారాయణ స్వామినే నమః, సాష్టాంగనమస్కారన్ సమర్పయామి

Mulugu.com

**ప్రార్ధనం:**

అమోఘం పుండరీకాక్షం నృసింహం దైత్యసూదనం,

హృషీకేశం జగన్నాథం వాగీశం వరదాయకమ్.

సగుణం చ గుణాతీతం గోవిందం గరుడధ్వజం

జనార్దనం జనానందం జానకీవల్లభం హరిమ్.

ప్రణమామి సదా భక్త్యా నారాయణ మజం పరం,

దుర్గమే విషమే ఘోరే శత్రుణా పరిపీడితమ్.

నిస్తారయతు సర్వేషు తథా నిష్టభయేషు చ

నామాన్యేతాని సంకీర్త్య ఫల మీప్సిత మాప్నుయాత్

సత్యానారాయణం దేవం వందేహం కామదం ప్రభుం,

లీలయా వితతం విశ్వం యేన తస్మై నమోనమః.

శ్రీ రమాసత్యనారాయణ స్వామినే నమః , ప్రార్ధనా నమస్కారాన్ సమర్పయామి.

Mulugu.com

**సర్వోపచారాలు:**

చత్రమాచ్ఛాదయామి,చామరేణవీచయామి,నృత్యందర్శయామి,

గీతంశ్రాపయామి,ఆందోళికంనారోహయామి

సమస్తరాజోపచార పూజాం సమర్పయామి.

శ్రీలక్ష్మీదేవ్యై నమః సర్వోపచారాన్ సమర్పయామి

**ఫలమ్**

ఇదం ఫలం మయా స్థాపితం పురతస్తవ.

తేన మే సఫలా వాప్తి ర్భవే జ్జన్మని జన్మని

శ్లో// యస్య స్మృత్యా చ నమోక్త్యా తపః పూజా క్రియాదిషు,

న్యూనం సంపూర్ణతాం యాతి సద్యో వందే తమచ్యుతమ్.

**క్షమా ప్రార్థన:**

**(అక్షతలు నీటితో పళ్ళెంలో విడువవలెను)**

మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం జనార్దన

యాత్పూజితం మాయాదేవ పరిపూర్ణం తదస్తుతే

అనయా ధ్యానవాహనాది షోడశోపచార పూజయాచ భగవాన్ సర్వాత్మక

శ్రీ రమా సత్యనారాయణ స్వామినే నమః సుప్రీతా స్సుప్రసన్నో వరదో భవతు సమస్త సన్మంగళాని భవంతుః

శ్రీ రమా సత్యనారాయణ స్వామి పూజావిధానం సంపూర్ణం

(క్రింది శ్లోకమును చదువుచు అమ్మవారి తీర్థమును తీసుకొనవలెను(.

అకాల మృత్యుహరణమ్ సర్వవ్యాది నివారణం

సర్వపాపక్షయకరం శ్రీవిష్ణు పాదోదకం పావనం శుభమ్ //

**(శ్రీ రమా సత్యనారాయణ స్వామి షోడశోపచార పూజ సమాప్తం.)**

Mulugu.com

అష్టోత్తర శతనామావళి

ఓం నారాయణాయ నమః

ఓం నరాయ నమః

ఓం శౌరయే నమః

ఓంచక్రపాణయే నమః

ఓం జనార్దనాయ నమః

ఓం వాసుదేవాయ నమః

ఓం జగద్యోనయే నమః

ఓం వామనాయ నమః

ఓం జ్ఞానపంజరాయ నమః

ఓం శ్రీవల్లభాయ నమః

ఓం జగన్నాథాయ నమః

ఓం చతుర్మూర్తయే నమః

ఓం వ్యోమకేశాయ నమః

ఓం హృషీకేశాయ నమః

ఓం శంకరాయ నమః

ఓం గరుడధ్వజాయ నమః

ఓం నారసింహాయ నమః

ఓం మహాదేవాయ నమః

ఓం స్వయంభువే నమః

ఓం అచ్యుతాయ నమః

ఓం శంఖపాణయే నమః

ఓం పార్థసారధయే నమః

ఓం పరంజ్యోతిషే నమః

ఓం ఆత్మజ్యోతిషే నమః

ఓం అచంచలాయ నమః

ఓం శ్రీవత్సాంకాయ నమః

ఓం అఖిలాధారాయ నమః

ఓం సర్వలోకపతయే నమః

Mulugu.com

ఓం ప్రభవే నమః

ఓం త్రివిక్రమాయ నమః

ఓం త్రికాలజ్ఞానాయ నమః

ఓం త్రిధామ్నే నమః

ఓం కరుణాకరాయ నమః

ఓం సర్వజ్ఞాయ నమః

ఓం సర్వగాయ నమః

ఓం సర్వస్మై నమః

ఓం సర్వేశాయ నమః

ఓం సర్వసాక్షికాయ నమః

ఓం హరయే నమః

ఓం భువనేశ్వరాయ నమః

ఓం శ్రీధరాయ నమః

ఓం దేవకీపుత్రాయ నమః

ఓం హలాయుధాయ నమః

ఓం సహస్రబాహవే నమః

ఓం అవ్యక్తాయ నమః

ఓం సహస్రాక్షాయ నమః

ఓం అక్షరాయ నమః

ఓం క్షరాయ నమః

ఓం గజారిఘ్నాయ నమః

ఓం కేశవాయ నమః

ఓం కేశిమర్దినాయ నమః

ఓం కైటభారయే నమః

ఓం అవిద్యారయే నమః

ఓం కామదాయ నమః

ఓం కమ్లేక్షణాయ నమః

ఓం హంసశత్రవే నమః

ఓం అధర్మశత్రవే నమః

ఓం కాకుత్థ్సాయ నమః

ఓం ఖగవాహనాయ నమః

ఓం నీలాంబుదద్యుతయే నమః

ఓం శారిఙ్గణే నమః

ఓం హరయే నమః

ఓం శేషాయ నమః

ఓం పీతవాసనే నమః

ఓం గుహాశ్రయాయ నమః

ఓం వేదగర్భాయ నమః

ఓం విభవే నమః

ఓం విష్ణవే నమః

ఓం శ్రీమతే నమః

ఓం త్రైలోక్యభూషణాయ నమః

ఓం యజ్ఞమూర్తయే నమః

ఓం అమేయాత్మనే నమః

ఓం వరదాయ నమః

ఓం వాసువానుజాయ నమః

ఓం జితేంద్రియాయ నమః

Mulugu.com

ఓం జితక్రోధాయ నమః

ఓం సమదృష్టయే నమః

ఓం సనాతనాయ నమః

ఓం భక్తప్రియాయ నమః

ఓం జగత్పూజ్యాయ నమః

ఓం పరమాత్మనే నమః

ఓం నిత్యాయ నమః

ఓం నిత్యతృప్తాయ నమః

ఓం నిత్యానందదాయ నమః

ఓం సురాధ్యక్షాయ నమః

ఓం నిర్వికల్పాయ నమః

ఓం నిరంజనాయ నమః

Mulugu.com

ఓం బ్రహ్మణ్యాయ నమః

ఓం పృథీవీనాథాయ నమః

ఓం నిష్కళంకాయ నమః

ఓం నిరాభాసాయ నమః

ఓం నిష్ప్రపంచాయ నమః

ఓం నిరామయాయ నమః

ఓం భక్తవశ్యాయ నమః

ఓం మహోదరాయ నమః

ఓం అసురాంతకాయ నమః

ఓం సర్వలోకనామంతకాయ నమః

ఓం అనంతాయ నమః

ఓం అనంతవిక్రమాయ నమః

ఓం మయాధారాయ నమః

ఓం నిరాధారాయ నమః

ఓం సర్వాధారాయ నమః

ఓం దరాధారాయ నమః

ఓం పుణ్యకీర్తయే నమః

ఓం పురాతనాయ నమః

ఓం త్రికాలజ్ఞాయ నమః

ఓం విష్టరశ్రవసే నమః

ఓం చతుర్భుజాయ నమః

## సత్యనారాయణ వ్రత కథ – ప్రథమోధ్యాయః

శ్లో//ఓం శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్,
ప్రసన్న వదనం ధ్యాయే త్సర్వవిఘ్నోప శాంతయే //

శ్రీమంతమైన నైమిశారణ్యములో శౌనకాదిమహర్షులు,తమ దగ్గరకు వచ్చిన మహాపురాణవేత్తయైన సూతునికి మర్యాదలు చేసి, యిట్లడిగిరి. పౌరాణిక శేఖరా ! మానవులు కోటిన ఇహలోక, పరలోకములందలి సౌఖ్యములు ఏ వ్రతము చేసిన లభించును ? ఏ తపము చేసిన లభించును ? అదంతయు మాకు చెప్పుము. అని కోరగా సూతుడిట్లనెను. మునులారా ! మీరడిగిన ప్రశ్ననే ఒకప్పుడు దేవర్షియైన నారదుడు శ్రీమన్నారాయణు నడిగెను.ఆయన నారదునకు చెప్పిన దానినే మీకు చెప్పెదను, వినుడు.ఒకానొకప్పుడు నారదమహాముని లోకములను అనుగ్రహించు కోరిక గలవాడై వివిధ లోకములు దిరుగుచు భూలోకమునకు వచ్చెను. అక్కడ, తాము చేసిన కర్మములచే నానాదుఃఖములనుభవించుచు, అనేక జన్మములెత్తుచున్న జనములనుజూచి, ఏ యుపాయముచే వీరి దుఃఖములు తొలగు నని చింతించి, సర్వలోక పరిపాలకుడగు శ్రీహరి నివసించు వైకుంఠమునకు వెడలను. అక్కడ, తెల్లని శరీరకాంతి గలవాడును, నాలుగు భుజములు గలవాడును, శంఖము – చక్రము – గద – పద్మము వనమాల వీనిచే అలంకరింపబడినవాడును అగు శ్రీమన్నారయణుని జూచి స్తుతించుట ఆరంభించెను. "మాటలకును మనస్సునకును అందని రూపముగలవాడవును, సృష్టి స్థితి లయములు చేయు అనంతశక్తి గలవాడవును, పుట్టుట – పెరుగుట – నశించుట లేనివాడవును, మొదట సత్వరజస్తమో గుణములు లేనివాడవే అయినను సృష్టి వ్యవహారములో త్రిగుణములు గలవాడవును, అన్నింటికి మొదటివాడవును, భక్తుల బాధలు తీర్చువాడవును అగు నీకు నమస్కారము" నారదుని యీ స్తోత్రమును విని విష్ణువు నారదమునీ తో నిట్లనెను. నారదమునీ ! నీవిక్కడి కేల వచ్చితివి? నీ మన్సులో నేమి కోరిక యున్నది? చెప్పుము. నీవడిగిన వన్నియు వివరింతును. అని నారదుడిట్లనెను. స్వామీ ! భూలోకమున జనులందరును చాల దుఃఖము లనుభవించున్నారు. మృగ పశుపక్షి మనుష్యాది అనేక జన్మములెత్తుచున్నారు.అనేక పాపములు చేసి ఆ పాప ఫలములనుభవించుచున్నారు. తేలికయైన ఉపాయము చేత వారి పాపములన్నియు నశించు మార్గమును దయచేసి ఉపదేశింపుము.అని అడుగగా భగవానుడిట్లనెను,

Mulugu.com

నారదా! లోకములోనివారు సుఖపడవలెనను మంచిబుద్ధితో నీవడిగిన విషయము చాల బాగున్నది. జనులు దేనిచే సంసార భ్రాంతి విడిచి సౌఖ్యము పొందుదురో అట్టి సులభోపాయమును జెప్పెదను, వినుము.

భూలోకమందును, స్వర్గలోకమందును గూడ దుర్లభమైన మహాపుణ్యప్రదమైన వ్రత మొక్కటి కలదు. నీయందలి వాత్సల్యము చే చెప్పుచున్నాను. అది సత్యనారాయణ వ్రతము. దానిని విధివిధానముగా ఆచరించినవాడు ఈ లోకమున సమస్త సౌఖ్యముల ననుభవించి ఆపైన ముక్తి నొందును. అని చెప్పగా స్వామీ ! ఆ వ్రతవిదానమేమి? ఆ వ్రత మట్లు చేసినచో ఫలమేమి? పూర్వ మెవ్వరైన చేసి ఫలము నొందినారా? ఆ వ్రతమెప్పుడు చెయవలెను? ఇవ్వన్నియు వివరముగా జెప్పుమని యడిగెను. భగవానుడిట్లు చెప్పెను. వ్రతవిష్టత ఈ వ్రతము ప్రజల కష్టములను విచారములను పోగొట్టును. ధనధాన్యములు వృద్ధి నొందించును. సంతానమును, స్త్రీలకు సౌభాగ్యమును ఇచ్చును. సమస్త కార్యములందును విజయమును సమకూర్చును. ఈవ్రతము ఏప్పుడు చేయాలిమాఘమాసమున గాని, వైశాఖమాసమున గాని, కార్తీకమాసమున గాని మరియు ఏ శుభదినమునందైనా గాని యీ వ్రతము చేయవలెను. యుద్ధ ప్రారంభము లందును, కష్టములు కలిగినప్పుడును, దారిద్ర్యము గలిగినప్పుడును అవి తొలగిపోవుటకు కూడ ఈ వ్రతమాచరించవచ్చును. నారదా ! భక్తుని శక్తిబట్టి ప్రతి మాసమందుగాని ప్రతి సంవత్సరమున గాని యీ వ్రతము నాచరించవలెను. ఏకాదశినాడు గాని, పూర్ణిమనాడుగాని, సూర్యసంక్రమణ దినమున గాని యీ సత్యనారాయణ వ్రతము చేయవలెను. .ప్రొద్దుట లేచి దంతధావనాది కాలకృత్యాలు, స్నానాది నిత్యకర్మములు ఆచరించి, భక్తుడు ఇట్లు వ్రతసంకల్పము చేసి దేవుని ప్రార్థింపవలెను. ఓ స్వామీ ! నీకు ప్రీతి కలుగుటకై సత్యనారాయణ వ్రతము చేయబోవుచున్నాను. నన్ననుగ్రహింపుము. ఇట్లు సంకల్పించి, మద్యాహ్న సంధ్యావందనాదులొనర్చి సాయంకాలము మరల స్నానము చేసి ప్రదోషకాలము దాటిన తరువాత స్వామికి పూజ చేయవలెను. పూజాగృహములో ప్రవేశించి స్థలశుద్ధికై ఆ చోట గోమయముతో అలికి పంచవర్ణముల ముగ్గులు పెట్టవలెను. ఆ ముగ్గులపై అంచులున్న క్రొత్తబట్టలను పరచి, బియ్యము పోసి మధ్య, వెండిది కాని, రాగిదికాని, ఇత్తడి కాని, కలశమునుంచవలెను. బొత్తిగా పేదవారైనచో మట్టి పాత్రనైనా ఉంచవచ్చును. కాని శక్తి యుండి కూడ లోపము చేయరాదు. కలశముపై మరల అంచులున్న క్రొత్త వస్త్రము నుంచి, ఆపై స్వామిని నిలిపి పూజించవలెను. ఎనుబది గురిగింజల యెత్తు బంగారముతోగాని, అందులో సగముతో గాని, ఇరువది గురుగింజల ఎత్తు బంగారముతోగాని సత్యనారాయణ స్వామి ప్రతిమను జేయించి, పంచామృతములతో శుద్దిచేసి మండపములో

Mulugu.com

నుంచవలెను.

గణపతి, బ్రహ్మ, విష్ణువు, శివుడు, పార్వతి అను పంచలోకపాలకులను, ఆదిత్యాది నవగ్రహములను, ఇంద్రాద్యష్టదిక్పాలకులను ఇక్కడ పరివార దేవతులుగా చెప్పబడిరి. కావున వారిని ముందుగా ఆవాహనము చేసి పూజించవలెను. మొదట, కలశలో వరుణదేవు నావాహనము చేసి విడిగా పూజించవలెను. గణేశాదులను కలశకు ఉత్తరమున ఉత్తర దిక్సమాప్తిగా ఆవాహన చేసి, సూర్యాది గ్రహములను, దిక్పాలకులను ఆయా స్థానములలో ఆవాహన చేసి పూజించవలెను. ఆ పిమ్మట సత్యదేవుని కలశమందు ప్రతిష్ఠించి పూజచేయవలెను. బ్రాహ్మణ – క్షత్రియ, వైశ్య, శూద్రులనెడి నాలుగు వర్ణాలవారును, స్త్రీలును గూడ ఈ వ్రతము చేయవచ్చును. బ్రాహ్మణాది ద్విజులు కల్పోక్త ప్రకారముగా వైదిక – పురాణ మంత్రములతోను, శూద్రులైనచో కేవలము పురాణ మంత్రముల తోను స్వామిని పూజించవలెను. మనుజుడు, భక్తిశ్రద్ధలు గలవాడై ఏ రోజునైనను, పగలు ఉపవాసముండి సాయంకాలమున సత్యనారాయణ స్వామిని పూజింపవలెను. బ్రాహ్మణులతోను బంధువులతోను గూడి వ్రతము చేయవలెను. అరటిపండ్లు, ఆవునేయి, ఆవుపాలు, శేరంబావు గోధుమనూక, గోధుమనూక లేనిచో వరినూక, పంచదార వీనినన్నిటిని కలిపి ప్రసాదము చేసి స్వామికి నివేదనము చేయవలెను.

బంధువులతో గూడి సత్యనారాయణ వ్రతకథను విని, బ్రాహ్మణులకు దక్షిణతాంబూలములిచ్చి,వారికిని బంధువులకును భోజనములు పెట్టి స్వామి ప్రసాదమును స్వీకరించి, స్వామికి నృత్యగీతాది మహారాజోపచారములర్పించి తానును భుజింపవలెను. నదీతీరమున ఇట్లు వ్రతము చేసి, స్వామిని స్మరించుచు స్వగృహమునకు చేరవలెను.

ఇట్లు సాంగముగ భక్తి శ్రద్ధలతో వ్రతము చేసినవారికి కోరినవి సిద్ధించును. విశేషించి, కలియుగములో సర్వార్థ సిద్ధికి ఇదియే సులభమైన ఉపాయము. దీనిని మించినదేదియు లేదు. అని శ్రీమన్నారయణుడు, నారదున కుపదేశించెనని సూతుడు శౌనకాది మహామునులకు జెప్పెను.

ఇతి శ్రీ స్కాందపురాణేరేవాఖండే సూత శౌనక సంవాదే శ్రీ సత్యనారాయణ వ్రతకల్పే ప్రథమోధ్యాయః

Mulugu.com

# శ్రీ సత్యనారాయణ వ్రత కథ – ద్వితీయోధ్యాయః

శ్లో // అధాన్యత్సంప్రవక్ష్యామి కృతం యేన పురాద్విజాః,

కశ్చిత్కాశీపురేమ్యేహ్యా సీద్విప్రోతి నిర్ధనః

క్షుత్తృ డ్భ్యాం వ్యాకులో భూత్వా నిత్యాంబభ్రామ్ భూతలే //

సూతుడు మరల ఇలా చెప్పుచున్నాడు. మునులారా ! పూర్వమీ వ్రతము చేసిన వాని కథ చెప్పెదను వినుడు. కాశీనగరమున అతి దరిద్రుడైన ఒక బ్రాహ్మణుడు గలడు. అతడు నిత్యము ఆకలిదప్పులతో అలమటించుచు తిరుగుచుండెను. శ్రీ సత్యనారాయణ స్వామి, దుఃఖపడుచున్న బ్రాహ్మణుని జూచి కరుణ గలవాడై తానొక బ్రాహ్మణ వేషము దరించి వచ్చి, 'ఓ విప్రుడా ! ఇట్లు దుఃఖించుచు తిరుగుచుంటివేమి? నీ కథనంతను జెప్పుము. వినవలెనని యున్నది' అనెను. విప్రుడిట్లు చెప్పెను. ఓ మహానుభావా ! నేనొక బ్రాహ్మణుడను. అతి దరిద్రుడను. బిక్ష కొరకు ఇంటింటికి తిరుగుచున్నాను. నా దరిద్రము నశించెడి ఉపాయము నీకు తెలిసినచో నాకు చెప్పుము అని ప్రార్థించెను.

Mulugu.com

అంత వృద్ధబ్రాహ్మణుడు, ఓ బ్రాహ్మణుడా ! సత్యనారాయణ వ్రతమని ఒక వ్రతమున్నది. అది చేసినవారికి సర్వదుఃఖాలు తొలగిపోవును. నీవును ఆ వ్రతము చేయు మనుచు దాని విధానమును భోధించి అంతర్ధానము చెందెను. ఆ బ్రాహ్మణుడు, రేపే నేనా వృద్ధబ్రాహ్మణుడు చెప్పిన వ్రతము చేసెదనని సంకల్పించి, దానినే తలచుకొనుచు రాత్రి నిద్దురగూడ పోలేదు. అతడు ప్రొద్దున్నే లేచి, ఈ రోజున సత్యదేవుని వ్రతము చేసెదనని మరల సంకల్పించుకొని భిక్షకై బయలుదేరెను. ఆ రోజున స్వామి దయవలన అతనికి చాల ద్రవ్యము లభించెను. బంధువులను గూడ పిలిచి, దానితో అతడు సత్యనారాయణ వ్రతము చేసెను. ఆ వ్రతము యొక్క ప్రభావము చేత అతడు దారిద్ర్యము మున్నగు సర్వ దుఃఖములనుండి విముక్తుడై, సమస్త సంపదలతో తులతూగెను. అది మొదలుగా అతడు ప్రతిమాసమునందు ఈ వ్రతమును ఆచరించి సర్వపాప విముక్తుడై తుదకు మోక్షము నొందెను. ఆ బ్రాహ్మణుడు చేసినట్లు ఏ మానవుడైనను ఈ సత్యనారాయణ వ్రతము చేసినచో , అతని సర్వదుఃఖములును నశించును. సూతుడు, మునులారా ! మీరడిగిన కథ చెప్పినాను. ఇంకేమి చెప్పమందురు ? అని యడిగెను. శౌనకాది ఋషులు, మహాత్మా ! ఆ బ్రాహ్మణుని వలన తెలిసికొని యెవ్వడీ వ్రతమాచరించెనో చెప్పుము. మాకు వినవలెనని యున్నది అని యడిగిరి. సూతుడిట్లు చెప్పనారంబించెను. మునులారా! ఒకనాడా బ్రాహ్మణుడు తన వైభవము కొలది బందువులను బిలిచికొని వ్రతము చేయుటకు ప్రారంభించెను. అంతలో అక్కడి కొక కట్టెలమ్ము కొనువాడువచ్చి కట్టెల మోపు బయట దింపి విప్రుని ఇంటికి వచ్చెను.

అతడు చాల దప్పిక గలవాడై యుండియు ఓపికగా బ్రాహ్మణుడు చేయు వ్రతమును పూర్తిగా చూచి , తుదకు ఆయనకును దేవునుకును నమస్కరించి, మహానుభావా ! నీవు చేసిన పూజయేమి? దీనివలన కలుగు ఫలమేమి ? వివరముగా జెప్పమని యడిగెను. బ్రాహ్మణుడిట్లు చెప్పెను. ఇది సత్యనారాయణ స్వామి వ్రతము. ఈ వ్రతము చేసినచో ధనధాన్యములు , సర్వసంపదలు కలుగును. ఇట్లు ఆ విప్రుని వలన ఆ వ్రతమును గూర్చి తెలుసుకొని మంచి నీరు త్రాగి, ప్రసాదమును స్వీకరించి తన యూరికి బోయెను. అతడు సత్యదేవుని మనసులో ధ్యానించుచు, ఈ కట్టెల మోపును రేపు అమ్మెదను. అమ్మగా వచ్చిన ధనముతో సత్యదేవుని వ్రతము చేసెదను, అనుకొని మరనాడు కట్టెల మోపు తలపై పెట్టుకొని నగరములో ధనికులుండు ఇండ్లవైపు వెళ్ళెను. అతడానాడు స్వామి యనుగ్రహముచే కట్టెలమ్మి రెట్టింపు లాభము నొందెను. దానికి సంతోషించి, అరటిపండ్లు, పంచదార, ఆవునేయి, ఆవు పాలు, శేరుంబావు గోధుమనూక, పూజాద్రవ్యములు అన్నియు దీసుకొని ఇంటికి వెళ్ళెను. వెళ్ళి, బంధువులునందరిని బిలిచి సత్యదేవుని వ్రతమును యథాశక్తిగా చేసెను. ఆ వ్రతము చేసిన ప్రభావముచే అతడు ధనములతోను, పుత్రులతోను సర్వసమృద్ధిగలవాడై యీ లోకమున సౌఖ్యములననుభవించి చివరికి సత్యలోకమును పొందెను.

ఇతి శ్రీ స్కాందపురాణేరేవాఖండే సూత శౌనక సంవాదే శ్రీ సత్యనారాయణ వ్రతకల్పే ద్వితీయోధ్యాయః

## శ్రీ సత్యనారాయణ వ్రత కథ తృతీయోధ్యాయః –

మరల సూతుడిట్లు చెప్పసాగెను. మునులారా ! ఇంకొక కథను జెప్పెదను వినుడు. పూర్వము ఉల్కాముఖుడను రాజుండెను. అతడు సత్యవాక్పాలకుడు, ఇంద్రియ నిగ్రహము గలవాడు. అతడు ప్రతిదినము దేవాలయమునకు బోయి దైవదర్శనము చేసి, బ్రాహ్మణులుకు ధనమును ఇచ్చెడివాడు. అతని భార్య సౌందర్యవతి, సాధ్వి. ఆమెతో గలిసి రాజొకనాడు భద్రశీలానదీ తీరమున సత్యనారాయణ వ్రతమాచరించెను. ఇంతలో అక్కడికి సాధువను ఒక వర్తకుడు, అనేక వస్తువులతోను, ధనముతోను నిండిన నావను ఒడ్డున నిల్పి, వ్రతము చేయుచున్న రాజు దగ్గరకు వచ్చి వినయముతో ఇట్లడిగెను. ఓ మహారాజా ! ఇంత భక్తిశ్రద్ధలతో మీరు చేయుచున్న యీ వ్రతమేమి? దయచేసి నాకు వివరింపుడు. వినవలెననియున్నది. సాధువిట్లడగగా ఆ రాజు, 'ఓ సాధూ ! పుత్రసంతానము కావలెనను కోరికతో నేను మా బంధుమిత్రులను బిలుచుకొని సత్యనారాయణ వ్రతము చేయుచున్నాను, అని చెప్పెను. రాజు మాటలు విని సాధువు, మహారాజా !

నాకును సంతానము లేదు. ఈ వ్రతము వలన సంతానము కలుగుచున్నచో నేనును దీని నాచరించెద ననెను. తరువాత సాధువు వర్తకము పూర్తిచేసుకొని ఇంటికి వచ్చి భార్యయైన లీలావతితో సంతానప్రదమైన యీ సత్యదేవుని గూర్చి చెప్పి, మనకు సంతానము కలిగినచో ఆ వ్రతము చేసెదనని పలికెను. సాధువు భార్య లీలావతి ధర్మప్రవృత్తి గలదై భర్తతో ఆనందముగా గడిపి గర్భవతియై సత్యదేవుని అనుగ్రహమువలన పదవ నెలలో ఒక బాలికను గనెను. ఆ బాలిక శుక్లపక్ష చంద్రునివలె వృద్ధి చెందుచుండగా తల్లిదండ్రులామెకు కళావతి అని పేరు పెట్టిరి. ఆ సమయములో లీలావతి భర్తను జూచి, సంతానము గలిగినచో వ్రతము చేయుదమంటిరిగదా ! పుత్రిక కలిగినది కదా! ఇంకను వ్రతము మాట తలపెట్టరేమి? అని అడిగెను. అందుకు భర్త , లీలావతీ ! మన అమ్మాయి వివాహములో వ్రతము తప్పక చేయుదును. అని యామెను సమాధానపరిచి వర్తకమునకై నగరమునకు బోయెను. కళావతి తండ్రి యింటిలో పెరుగుచుండెను. అట్లు యుక్తవయసు వచ్చిన కుమార్తెను జూచి సాధువు తన మిత్రులతో ఆలోచించి , వరుని వెదుకుటకై దూతను పంపెను. వర్తకునిచే పంపబడిన ఆ దూత కాంచనగరమునకు బోయి, అక్కడ యొగ్యుడైన వైశ్యబాలకుని జూచి పెండ్లి చూపులకై తీసుకొని వచ్చెను. సుందరుడైన ఆ వైశ్యబాలును జూచి సాధువు తన కుమార్తె నిచ్చి పెండ్లి చేసెను. సాధువు తన దురదృష్టము చేత ఆ పెండ్లి వేడుకలలో బడి సత్యదేవుని వ్రతము సంగతి మరిచిపోయెను. అందుచే ఆ స్వామి చాలా కోపించెను. తరువాత కొంతకాలమునకు వ్యాపారమునందు దక్షతగల ఆ సాధువు అల్లునితో గలిసి వాణిజ్యమునకై బయలుదేరెను. అతడు నౌకలలో సముద్రతీరమున నున్న రత్నసానుపురమును జేరుకొని అక్కడ అల్లునితో గూడి వ్యాపారము సాగించుచుండెను. తరువాత వ్యాపారమునకై వారిద్దరును చంద్రకేతు మహారాజు నగరమునకు బోయిరి. అంతటి , వ్రతము చేసెదనని ప్రతిజ్ఞ చేసి మరచి పోయిన ఆ సాదువును జూచి, స్వామి కోపించి, దారుణము, కఠినము అయిన మహాదుఃఖ మతనికి కలుగుగాక యని శపించెను.

ఆనాడే రాజ దనాగారములో ఒక దొంగ ప్రవేశించి ధనము దోచుకొని పారిపోవుచుండెను. రాజభటులు తరుముచుండగా వాడీ వర్తకులున్నవైపు పరుగెత్తెను. ఆ దొంగ, తన్ను తరుముకొని వచ్చుచున్న రాజభటులను జూచి భయపడి దనమును వర్తకులముందు గుమ్మరించి పారిపోయెను. రాజభటులక్కడికి వచ్చి, రాజదనముతో ఎదుట కనబడుచున్న ఆ వర్తకులను బందించి రాజునొద్దకు తీసుకొనిపోయిరి. ఆ భటులు సంతోషముతో వీరిని దీసుకొనిపోయి, మహారాజా ! ఇద్దరు దొంగలను బట్టి తెచ్చినాము. విచారించి శిక్షింపుడు అనిరి. రాజు వారి నేరమును విచారణ చేయనక్కరలేదనచు, కారాగారమున బందింపుడనెను. వారు వర్తకులను కారాగృహమున బందించిరి. సత్యదేవుని మాయచేత వర్తకులెంత మొరపెట్టుకున్నను వారి మాటలెవ్వరును

Mulugu.com

పట్టించుకొనలేదు. రాజు వారి ధనమును తన దనాగారమున చేర్పించెను.

ఆ దేవుని శాపముచే ఇంటి దగ్గర సాధువు భార్య కూడ కష్టాలపాలయ్యెను. ఇంటిలోని ధనమునంతను దొంగ లపహరించిరి. లీలావతి మనోవ్యథచే రొగగ్రస్తురాలయ్యెను. తినుటకు తిండి దొరకక ఇంటికి దిరిగి బిచ్చమెత్తుకొనసాగెను. కుమార్తెయైన కళావతి కూడ బిచ్చమెత్తుటకు పోసాగెను. ఒకనాడు సాయంకాలం వేళ , కళావతి ఒక బ్రాహ్మణునింటికి మాధవకబళమునకు బోయెను. అక్కడ ఆయన సత్యనారాయణ వ్రతము చేయుచుండగా చూచి, కథయంతయు విని, తమకు మేలు కలుగునట్లు వరమిమ్మని స్వామిని కోరుకొనెను. స్వామి ప్రసాదమును గూడ పుచ్చుకొని కళావతి, రాత్రి ప్రొద్దు పోయి యింటికి చేరెను. అప్పుడు తల్లి ఆమెతో ఇట్లనెను. అమ్మాయీ ! ఇంత రాత్రి వరకు ఎక్కడనుంటివి? నీ మనస్సులో ఏమున్నది? అని యడిగెను. వెంటనే కళావతి, అమ్మా! నేనొక బ్రాహ్మణుని యింటిలో సత్యనారాయణ వ్రతము జరుగుచుండగా చూచుచు ఉండిపోయితిని. ఆ వ్రతము కోరిన కోరికలు తీర్చునట గదా ! అనెను. ఆ మాటవిని సాధుభార్య, తామా వ్రతము చేయకపోవుటచేతనే ఇట్టి దురవస్థ కలిగినదని గ్రహించి, వ్రతము చేయుటకు సంకల్పించి, ఆ మరునాడు యథాశక్తిగా వ్రతము చేసెను. వ్రతాంతమునందు, స్వామీ ! నా భర్తయును అల్లుడును సుఖముగా తిరిగి యింటికి చేరునట్లు అనుగ్రహింపుము. వారి తప్పులను క్షమింపుము అని ప్రార్థించెను. లీలావతి చెసిన యా వ్రతముచే సంతోషించబడిన సత్యదేవుదు చంద్రకేతు మహారాజు కలలో కనబడి , నీవు బంధించిన వారిద్దరును దొంగలు కారు, వర్తకులు. రేపు వారిని విడిపించి వారి ధనమును వారికిచ్చి పంపుము. లేనిచో నిన్ను సమూలముగా నాశనము చేసెదనని చెప్పి అదృశ్యుడయ్యెను. మరునాడు ఉదయమున రాజు సభలో తనకు వచ్చిన కలను చెప్పి , ఆ వర్తకులను చెరసాలనుండి విడిపించి తెండని భటుల కాజ్ఞాపించగా వారట్లే ఆ వైశ్యులను సభలోనికి దెచ్చి రాజా ! వైశ్యులిద్దరిని తెచ్చినామని విన్నవించిరి. ఆ వైశ్యులిద్దరును చంద్రకేతు మహారాజుకు నమస్కరించి వెనుకటి సంగతులు తలచుకొనుచు ఏమియు పలుకలేక నిలుచుచుండిరి. రాజప్పుడా వైశ్యులను జూచి ఆదరముతో , వర్తకులారా ! మీకీ కష్టము దైవ వశమున కలిగినది. ఇప్పుడా భయములేదని ఓదార్చి , వారి సంకెళ్ళను తీయించి క్షౌరము మున్నగు అలంకారములు జేయించెను.(మండనం ముండనం పుంసాం = పురుషులకు క్షౌరము అలంకారము.) వస్త్రాద్యలంకారములనిచ్చి, మంచి మాటలతో వారిని సంతోషపరచవలెను. ఇది వరకు వారివద్దనుండి తీసికొన్న ద్రవ్యమును రెట్టింపు ద్రవ్యమిచ్చి, 'ఓ సాదూ! ఇంక మీ యింటికేగుమని ఆ రాజు చెప్పగా వారు సెలవు తీసుకొని బయలు దేరిరి'.

**ఇతి శ్రీ స్కాందపురాణేరేవాఖండే సూత శౌనక సంవాదే శ్రీ సత్యనారాయణ వ్రతకల్పే తృతీయోధ్యాయః**

# శ్రీ సత్యనారాయణ వ్రత కథ చతుర్థోధ్యాయః –

తరువాత సాధువు శుభశకునములు చూచి, విప్రులకు దానధర్మములు చేసి ప్రయాణం సాగించెను. సాదువు కొంతదూరము ప్రయాణించెను. సత్యదేవునికి సాధువును పరీక్షించు కోరిక గలిగి, సన్యాసి వేషముతో వచ్చి సాధూ! నీ పడవలలో నున్నదేమి? అని యడిగెను. ఆ వైశ్యులు ధనమదముగలవారై, అడిగిన ఆ సన్యాసిని జూచి, పరిహసించి, ఇందులో నున్నదేమైన అపహరించుటకు చూచుచున్నావా? ఇందులో మాత్రమేమున్నది? ఆకులు తీగలు తప్ప? అని చెప్పిరి. సన్యాసి రూపుడైన ఆ దేవుడతని మాటలు విని 'తథాస్తు' అని పలికి కొంతదూరములో నది యొడ్డుననే నిలుచుండెను. సన్యాసి అటు వెళ్ళగానే సాధువు కాలకృత్యములు తీర్చుకొని వచ్చి పడవలు ఆకులలములతో నిండియుండుట చూచి ఆశ్చర్య పడి , దుఃఖముతో మూర్ఛపోయెను.తెలివి వచ్చిన తరువాత ధనములు అట్లయినందుకు చాల విచారించెను. అప్పుడల్లుడు సాదువును జూచి, మహాత్ముడైన సన్యాసిని పరిహసించినాము. అతడు కోపముతో శపించి పోయినాడు. ఆయనయే మరల మనలను రక్షింపగలడు. ఆయనను శరణు వేడినచో మన కోరికలు తీరును అని చెప్పెను. అల్లుని మాటలు విని సాధువు వెంటనే సన్యాసి దగ్గరకు బోయి భక్తితో నమస్కరించి వినయవిధేయతలతో ఇట్లనెను. స్వామీ ! అజ్ఞానముచే నేను పలికిన మాటలను మన్నించి నన్ను క్షమింపుము. అని పదే పదే మ్రొక్కుచు ఏడ్చెను. గోలున ఏడ్చుచున్న సాదువును జూచి స్వామి, ఏడువవద్దు. నీవు నా పూజ చేయుదునని ప్రతిజ్ఞ చేసి, అశ్రద్ధ చేత మరచినావు. దుష్టబుద్ధీ! నా శాపము చేత నీ కీ కష్టాలు కలుగుచున్నవని యిప్పటికైనా గ్రహించితివా? అనెను. స్వామి మాటలు విని సాధువు చేతులు జోడించి , ఓ పుండరిక నేత్రా ! బ్రహ్మాదిదేవతలే నీ మాయను దాటలేక సతమతమగుచున్నారు. నీ గుణములను రూపమును తెలిసికొనలేకున్నారు. మానవమాత్రుడను, అజ్ఞానిని. ఆపైన , అనీ మాయలో చిక్కుకొని, నీ అనుగ్రహమునకు దూరమైనవాడను. నిన్ను నేనెట్లు తెలిసికొనగలను? నా యపరాధమును క్షమింపుము. నిన్నెప్పుడును మరువక నా శక్తి కొలది నిన్ను పుజించెదను. శరణాగతుడైన నన్ను అనుగ్రహించి , నాధనములు నాకిచ్చి రక్షింపుము. అని ప్రార్థించెను. భక్తితో సాధువు చేసిన స్తోత్రమునుకు స్వామి సంతోషించి అతడు కోరిన వరమిచ్చి అక్కడనే అదృశ్యుడయ్యెను. సాదువు నావ దగ్గరకు వచ్చి అది ధనములతోను , వస్తువులతోను నిండి యుండుట చూచి, సత్యదేవుని దయవలన నా కొరిక తిరనదనుచు, పరివారముతో గలసి స్వామిని పూజించి తన నగరమునకు ప్రయాణము సాగించెను.

Mulugu.com

సాధువు తన ధనములను జాగ్రత్తగా కాపాడుచున్న అల్లుని జూచి, అల్లుడా ! చూచితివా? రత్నపురమునకు జేరినాము. అనుచు తమ రాకను తెలియజేయుటకై ఇంటికొక దూతను పంపెను. ఆ వార్తాహరుడు నగరమునకు బోయి సాధువు భార్యను జూచి నమస్క రించి, 'అమ్మా! మన షావుకారుగారు అల్లునితోను, బందుమిత్రులతోను మన నగరమునకు వచ్చినారని' చెప్పెను. దూత చెప్పినమాట విని సాధువు భార్య తాను చేయుచున్న సత్యవ్రతమును త్వరగా పూర్తిచేసి కుమార్తె తో ఇట్లనెను. నేను వెళ్ళుచున్నాను. నీవు కూడ త్వరగా నీతండ్రిని , భర్తను జూచుటకు రమ్ము. అనగా , తల్లిమాటలు విని కళావతి వ్రతమును ముగించి ప్రసాదమును భుజించుట మరచి భర్తను చూచుటకు వెళ్ళెను. అందుకు సత్యదేవుడు కోపించి ఆమె భర్తను పడవతో నీళ్ళలో ముంచివేసెను. తీరమందున్న జనులందురును పరమదుఃఖముతోనున్న కళావతిని జూచి దుఃఖము నొందిరి. ఉన్నట్లుండి పడవ మునిగిపోయినందుకు ఆశ్చర్యమును గూడ పొందిరి. కళావతి దుఃఖితురాలైన కుమార్తెను జూచి దుఃఖించుచు భర్తతో ఇట్లనెను. మన అల్లుడు పడవతో ఇట్లేల మునిగిపోయినాడు? ఇది ఏ దేవుని మాయవల్ల జరిగినది ? అని పలుకుచు కుమార్తెను ఒడిలోనికి దీసుకొని దుఃఖించెను కళావతీ తన భర్త అట్లు మునిగిపోయినందుకు విచారించుచు, అతని పాదుకలతో పాటు సహగమనము చేయుటకు సిద్దపడెను. తన కుమార్తె అవస్థ జూచి సాధువు చాల విచారించెను. అక్కడివారు కూడా బాదపడిరి. అప్పుడు సాధువు 'ఇది యంతయు సత్యదేవుని మాయయై యుండును. స్వామి నన్ననుగ్రహించినచో నా వైభవము కొలది సత్యదేవ వ్రతము చేసెదనని చెప్పుచు ఆ దేవునికి అనేక సాష్టాంగనమస్కారములు చేసెను. సాధువుపై ప్రసన్నుడైన సత్యదేవుడు అతనితో ఇట్లు చెప్పెను. ఓ సాధూ ! నీ కుమార్తె సత్యవ్రతము చేసి ప్రసాదము పుచ్చుకొనకుండ భర్తను జూచుటకు వచ్చినది. అందుచేతనే ఆమె భర్త కనబడకుండా పోయినాడు. ఇంటికి వెళ్ళి ప్రసాదము పుచ్చుకొని వచ్చినచో ఆమె భర్త మరల జీవించును. ఆకాశమునుండి వినవచ్చిన ఆ వాక్యమును విని కళావతి వెంటనే ఇంటికి వెళ్ళి ప్రసాదము పుచ్చుకొని త్వరగా తిరిగివచ్చి నీటిపై తేలుచున్న పడవలోని భర్తను జూచి సంతోషపడెను. అప్పుడామె తండ్రితో, తండ్రీ ! మన యింటికి పోవుదుము. ఇంక ఆలస్యమెందుకు ? అనెను. కుమార్తె మాటలు విని సాదువు సంతోషపడి,తన వారందరితో గలసి ఆ నదీతీరమునందే సత్యనారాయణ వ్రతము చేసి , తరువాత తన యింటికి చేరెను. ప్రతి పూర్ణిమనాడును ప్రతి సూర్య సంక్రమణనాడును సత్యనారాయణ వ్రతము యధావిధిగా చేయుచు ఆ సాధువు ఇహలోకమున సమస్తైశ్వర్యములు అనుభవించి చివరికి సత్యదేవుని సన్నిదానము చేరెను.

ఇతి శ్రీ స్కాందపురాణేరేవాఖండే సూత శౌనక సంవాదే శ్రీ సత్యనారాయణ వ్రతకల్పే చతుర్థోధ్యాయః

Mulugu.com

## శ్రీ సత్యనారాయణ వ్రత కథ – పంచమోధ్యాయః

మునులారా! మీకు మరియొక కథ వినిపించెదను. వినుడు. పూర్వము తుంగధ్వజుడను రాజుండెను. అతడు ప్రజలను కన్నబిడ్డలవలె చూచుచు దర్మముగా పాలించుచుండెను. ఒకప్పుడాతడు వేటకు వెళ్ళి అనేక మృగములను జంపి , అలసి ఒక మారేడు చెట్టు క్రింద విశ్రాంతికై ఆగి, ఆ ప్రక్కనే కొందరు గొల్లవారు సత్యనారాయణ వ్రతము చేయుచుండగా చూచి కూడ ఆ సమీపమునకు వెళ్ళక తాను రాజునను గర్వముతో స్వామికి నమస్కరింపక నిర్లక్ష్యము చేసెను. వ్రతము పూర్తైన తరువాత ఆ గోపాలురు ప్రసాదము దెచ్చి రాజు నెదుట ఉంచి స్వీకరింపుడని ప్రార్థించి తిరిగి వెళ్ళి తాము కూడ ప్రసాదమును స్వీకరించిరి. రాజు అహంకారముతో వారు పెట్టిన ప్రసాదమును అక్కడనే విడిచి వెళ్ళిపోయెను. అందువల్ల రాజునకు నూరుమంది కొడుకులును, ధనధాన్యములను, ఐశ్వర్యములను నశించి చాల దుఃఖములు కలిగెను. సత్యదేవుని ప్రసాదమును తిరస్కరించి వచ్చినాను గనుక, ఆయన కోపము వల్లనే నాకీ యనర్థము కలిగినది. ఆ గొల్లలు సత్యదేవుని పూజించినచోటుకే మరల వెళ్ళి నేనును ఆ దేవునారాధించెదను. అని మనసులో నిశ్చయించుకొని ఆ గోపాలురు ఉన్నచోటు వెదుకుకొనుచు వెళ్ళెను. రాజు గోపాలురును జూచి మీరు జేసిన వ్రతమేదో చెప్పుడని యడిగి, వారితో గలసి భక్తిశ్రద్దలతో సత్యదేవుని వ్రతము యథావిధిగా చెసెను. సత్యదేవుని అనుగ్రహము వలన మరల ధనదాన్యాధిక సంపదలను పుత్రులను పొంది రాజ్య సుఖములనుభవించి, చివరకు సత్యలోకమును బొందెను. పరమోత్తమమైన యీ సత్యనారాయణ వ్రతమును చేసిన వారును, ఎవరైనా చేయచుండ చూచువరైనను, కథను విన్నవరైనను, సత్యనారాయణ స్వామి యనుగ్రహము వలన ధనధాన్యాది సంపదలను, పుత్రపౌత్రాది సంతతిని పొంది ఇహలోకమున సర్వసౌఖ్యాలను అనుభవించి పరమున మోక్షము నొందుదురు. ఈ వ్రతమును భక్తిశ్రద్దలతో చేసినచో , దరిద్రుడు దనవంతుడగును. బందింపబడినవాడు విముక్తుడగును. బయటి శత్రువుల వలనగాని, అంతశ్శతృవులైన కామక్రోధాధుల వలన గాని, జనన మరణరూపమైన సంసారము వలన గాని, భయమందినవాడు ఆ భయమునుండి విముక్తుడగును. కోరిన కోరికలన్నియు లభించుటచే ఆనందించి, చివరకు సత్యలోకమునకు చేరును. ఇది నిశ్చయము. ఓ మునులారా మానవులను సర్వదుఃఖములనుండియు విముక్తులను జేయగల్గిన ప్రభావముగల శ్రీ సత్యనారాయణ వ్రత విధానమును, ఆచరించి ఫలమును బొందినవారి కథలను మీకు వివరించినాను. విశేషించి ఈ కలియుగములో , సమస్త దుఃఖములు తొలుగుటకును , సర్వసౌఖ్యములు కలుగుటకును, తుదకు మోక్షము నిచ్చుటకును ఈ సత్యనారాయణ వ్రతమును మించినది ఏదియు లేదు. కలియుగమున కొందరు దేవుని సత్యమూర్తియనియు, కొందరు సితేశ్వరుడనియు, కొందరు

Mulugu.com

సత్యనారాయణుడనియు, కొందరు సత్యదేవుడనియు పిలిచెదరు. ఎవ్వరే పేరుతో బిలిచినను పలికెడి దయామయుడైన ఆ సత్యదేవుడు అనేక రూపములు ధరించి భక్తుల కోరికలు తీర్చెడివాడై కలియుగమున వ్రతరూపుడై ప్రకాశించుచుండును. వ్రతము చేయుచున్నప్పుడు చూచినను, వ్రతకథను విన్నను, సత్యనారాయణ స్వామి అనుగ్రహము వలన సర్వపాపములును నశించును.

ఇతి శ్రీ స్కాందపురాణేరేవాఖండే సూత శౌనక సంవాదే శ్రీ సత్యనారాయణ వ్రతకల్పే పంచమోధ్యాయః

## శ్రీ సత్యనారాయణ వ్రతకల్పము సమాప్తము.

Mulugu.com